జోహార్ కామ్రేడ్ అనిల్ బిస్వాస్

కార్మికలోకం

ఏప్రిల్ 2006 మాసపత్రిక వెల: రూ.5

సామాజిక న్యాయం

ఫేకర్ పోరాటం

ఫ్రాన్స్‌లో ర్యాలీ



శ్రీ రామనవమి స్పెషల్

గతి తప్పిన బడ్జెట్ భేటీ

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో..

గొల్లగూడెం గ్రామపంచాయితీ

ఖమ్మం అర్బన్ మం., ఖమ్మంజిల్లా

కా॥ సుందరయ్య

తమ్మినేని వీరభద్రం
ఎం.ఎల్.ఎ. ఖమ్మం

శ్రీమతి బి.భూలక్ష్మీ
సర్పంచ్, గొల్లగూడెం



శ్రీ.ఎం. రాధాకిషన్‌రావు
కార్యదర్శి, గొల్లగూడెం

అభివృద్ధి కార్యక్రమాలు :

1. గోపాలపురంలోని పైప్‌లైన్ నిర్మాణం రూ. 3లక్షలతో.
2. గొల్లగూడెం గ్రామంలో మరియు గోపాలపురం సిసిరోడ్లు రూ.2 లక్షలతో నిర్మాణం.
3. శ్రీనగర్ కాలనీలో మెటల్ రోడ్డును ఒక లక్షతో నిర్మాణం
4. గొల్లగూడెంలోని సిసిరోడ్డు రూ. 4 లక్షలతో నిర్మాణం.
5. రాజన్నపేట కాలనీలోని సిసిరోడ్డు రూ. 2.50 లక్షలతో నిర్మాణం.
6. రాజన్నపేట కాలనీలో సైడ్ డ్రైయిన్ రూ. 1.50 లక్షలతో నిర్మాణం.
7. గొల్లగూడెంలోని ఎస్.సి. కాలనీలో సైడ్ డ్రెయిన్ రూ.1.30 నిర్మాణం.
8. గొల్లగూడెంలోని ఎస్.సి. కాలనీలో సిసిరోడ్డు రూ.2.40 లక్షలతో నిర్మాణం.
9. శ్రీ నగర్ కాలనీలోని పనికి ఆహార పథకం ఒక లక్షతో మెటల్ రోడ్డు నిర్మాణం
10. శ్రీనగర్ కాలనీలోని రోడ్ పార్మేషన్ రూ.2 లక్షలతో నిర్మాణం.
11. జనరల్ ఫండ్ నుండి 16 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించాలని తీర్మానించటం జరిగింది.

ఎస్.కె. లాల్ బీ
ఉపసర్పంచ్

తోటా అచ్చమ్మ
వార్డు మెంబర్

మడ్డి వెంకన్న
వార్డు మెంబర్

బోడ నాగేశ్వరరావు
వార్డు మెంబర్

బానోతు క్రిష్ణ
వార్డు మెంబర్


బండారుపల్లి విజయలక్ష్మీ
వార్డు మెంబర్


ముప్పిడి యాకోబు
వార్డు మెంబర్


కూరాకుల వెంకటేశ్వర్లు
వార్డు మెంబర్

ధరణికోట శ్రీధర్
వార్డు మెంబర్

వాజ్‌పాయి సాయిరాం
వార్డు మెంబర్

గ్రామ సిబ్బంది

ఏప్రిల్ - 2006

కార్మికలోకం

సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి 21 సంచిక 04

విడి ప్రతి వెల : రూ. 5

సం॥ర చందా : రూ. 50

విషయ సూచిక

సంపాదకీయం ---------------------- 1
కవర్‌స్టోరీ-
గతితప్పిన బడ్జెట్ భేటీ- ------------ 3-5
ఎండాకాలం జాగ్రత్తలు --------------- 6
ఉద్యమ వార్తలు ----------------- 7-12
ఫేకర్ కార్మికుల 84గంటలపోరు ----- 13
బాలలోకం ------------------------ 14
గిరిజన మహిళపై పైశాచిక దాడి ----- 15
ఉపాధిపై ఉక్కుపాదం --------------16
అసలు ప్రమాదాన్ని విస్మరించవద్దు ---- 19
కథ- మూక ----------------- 20-21
ఎడిబి తస్మాత్ జాగ్రత్త --------------- 23
విశాల ఐక్యతకు ... ----------------25
మాట తప్పితే మరో పోరు ------------ 26
విద్యుత్ కార్మికుల మిలిటెంట్ పోరాటం-29
సినిమా ------------------------ 30
కవిత ------------------------- 31
అద్దె పెరిగింది... తిండి తగ్గింది ------- 32

మేనేజర్
కార్మికలోకం
యన్.వి.బి. స్మారక కేంద్రం, 1-1-60/4,
ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ముషీరాబాద్, హైదరాబాద్ - 20.
ఫోన్ : 27612474 ఫ్యాక్స్ : 27610128

ఎడిటోరియల్ బోర్డు
ఎడిటర్ : వై. సిద్దయ్య
సభ్యులు: పర్స సత్యనారాయణ, ఎస్.వీరయ్య, ఆర్.సుధాభాస్కర్, పి.రోజా, పి.రాజారావు, పి.అజయ్‌కుమార్, ఆర్.ఎస్.మూర్తి

మేనేజెరియల్ బోర్డు
మేనేజర్ : పి.రాజారావు
సభ్యులు: పర్స సత్యనారాయణ, టి.ఎన్.వి.రమణ, ఆర్.ఎస్.మూర్తి, అల్లూరి లోకేష్, వి.సదానందం

సంపాదకీయం

ప్రమాద సంకేతం!

విశాఖజిల్లా గంగవరం మత్స్య కార్మికులపై పోలీస్ పైశాచికత్వం. ఒక కార్మికుడి మృతి. ఈ ఘటనల ద్వారా రాష్ట్ర ప్రజలకు వై.ఎస్. సర్కారు అందిస్తున్న సంకేతం ఏమిటి? ప్రజా ఉద్యమాల పట్ల పాలకుల అసహనం శృతిమించుతున్నది. పాలకుల విధానాలను ప్రతిఘటిస్తే గంగవరం గతే పడుతుందని హెచ్చరించడం కాదా?

వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం 2 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది. ప్రపంచబ్యాంకు సంస్కరణలకు మొదటి సంవత్సరం కొంత విరామం ప్రకటించారు. అదీ ప్రజలు ఆగ్రహాన్నిబట్టి. 2వ ఏట పాలన బ్యాంకు సంస్కరణలతో ఆరంభమయింది. సంవత్సరం అంతానికి ఆ ప్రక్రియ వేగం పుంజుకుంటున్నది. ఆ మేరకు ప్రతిఘటనలూ పెరిగాయి.

సంస్కరణల శగ తగిలిన కొన్ని రంగాల కార్మికులు, చిరుద్యోగులు, రైతాంగం, కొన్ని సామాజిక గ్రూపులు, విద్యార్థులలో అసంతృప్తి రగులుతున్నది. సిపిఐ(ఎం), వామపక్షాలున్న చోట అది సమరశీల ఉద్యమరూపం దాల్చుతున్నది. సిపిఐ(ఎం) నిర్వహిస్తున్న సమరశీల పోరాటాలన్నింటా మావోయిస్టులు ప్రవేశించారని ప్రకటించి ప్రభుత్వం తన దుర్బుద్ధిని బహిర్గతం చేసుకుంది. ప్రజా ఉద్యమాలను మొగ్గలోనే తుంచేయాలన్న పాలకుల కుట్రలకు ఇది అద్దంపడుతున్నది.

గంగవరంలో నిర్వాసితులైన మత్స్యకారులకు జి.ఓ.68 అమలు పరిచాకే వారి పడవలు తరలిస్తామని ప్రభుత్వ అధికారులు హైకోర్టుకు హామీ ఇచ్చారు. హామీని అమలు జరుపుకుండానే ఈ మార్చి 25న బలవంతంగా పడవలు తరలించేందుకు అధికారులు పూనుకున్నారు. మత్స్యకారులు సహజంగానే తమదైన శైలిలో ప్రతిఘటించారు. 3వరోజు మార్చి 27న ప్రభుత్వం ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది. ఒకరు తుపాకులకు బలయ్యారు. మొత్తం గ్రామాన్నే చుట్టుముట్టి పోలీసు జులుం చేశారు.

పశ్చిమగోదావరి జంగారెడ్డిగూడెం రోడ్లు విస్తరణలో నష్టపోయిన గిరిజనులు వారికి మద్దతునిస్తున్న సిఐటియు నాయకులపై పోలీస్‌హింస ప్రయోగించారు. అక్రమకేసులు పెట్టి 50మందిని నెలల పర్యంతం జైళ్ళపాలు చేశారు. ఆ పోరాటాల్లో పాల్గొన్నందుకు ఆ జిల్లా సిపిఐ(ఎం) కార్యదర్శి ఎం.సీతారాంను 3నెల్లు విశాఖ జైలులో నిర్బంధించారు.

తోటపల్లి ప్రాజెక్టు నిర్వాసితులు- న్యాయమైన నష్టపరిహారం వచ్చే వరకూ ప్రాజెక్టు పనులు ఆపాలని డిమాండు చేశారు. వారిపై పోలీస్ టియర్ గ్యాస్ ప్రయోగించారు. 50మందిని గాయపరిచారు. కేసులలో ఇరికించారు.

సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థుల ఉపకార వేతనాల బకాయిలను చెల్లించాలని విశాఖ కలక్టరేట్ వద్ద ఉద్యమిస్తున్న ఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులపై పోలీసులు అనేక మందిని గాయపరిచారు. పలువురిపై అక్రమ కేసులు బనాయించారు.

బర్రె చేలో మేస్తే, దూడ గట్టున మేయదు. ప్రజా ఉద్యమాలపట్ల పాలకుల అప్రజాస్వామిక వైఖరి కొందరు రెవెన్యూ అధికారులకూ పాకింది. ఏలూరు కలెక్టరు అంగన్‌వాడీలను స్థాయి మరిచి దుర్భాషలాడటం దురదృష్టకరం. చీరాలలో రాస్తారోకో చేసినందుకు 29మంది సిఐటియు, అంగన్‌వాడీ కార్యకర్తలపై కేసు పెట్టి సివిల్ కోర్టుకు ఈడ్చటం అన్యాయం.

అసెంబ్లీలో కూడా పలు సమస్యలపై పాలకులు మొండిగా వ్యవహరిస్తున్నారు. లేబరు డిపార్టుమెంటు రోజువారీ పనులలోనూ మంత్రుల, అధికారపార్టీ ఎంఎల్ఎల జోక్యం పెరిగింది. సమరశీల పోరాటాలను ఉధృతం చేసి ప్రజా ఉద్యమాలను పాలకుల కుట్రల నుండి సంరక్షించుకుందాం.

...



కం(గ్రాట్స్ మేడం! మంచి
సమయస్ఫూర్తితో వ్యవహరించారు!!

పట్టించుకోవద్దు స్వామి...
ఎన్నికలొస్తే మమ్మల్నీ,
పండగొస్తే మిమ్మల్నీ బొల్తా
కొట్టిస్తారు నాయకులు!

"ఆంధ్ర రాష్ట్రంకోసం పొట్టి శ్రీరాములుగారు సత్యాగ్రహాన్నెంచుకున్నాడు. తెలంగాణాకోసం మన కేసీయార్ చండీయాం" చేస్తు న్నారు!"
"ప్రమాదం లేని మార్గం!"



వివిధ పత్రికల సౌజన్యంతో







ఫిబ్రవరి 14 నుండి ప్రారంభమైన మన రాష్ట్ర శాసనసభ సమావేశాలు లక్ష్య సాధనలో గతి తప్పాయి. తమ జీవన సమస్యలు అసెంబ్లీలో చర్చకు పెట్టి న్యాయం పొందాలని ప్రజలు తలపోశారు. బడ్జెట్‌లో తమ వాటా సాధించుకోవచ్చని శ్రామికులు ఆశించారు. కానీ వారి ఆశలు, ఆకాంక్షలు వమ్మయ్యాయి.

గతి తప్పిన బడ్జెట్ భేటీ

ఇవి పేరుకు బడ్జెట్ సమావేశాలు. కానీ బడ్జెట్‌పై చర్చకు కేటాయించిన సమయం బహుస్వల్పం. ఒక పద్దు మినహా అన్ని పద్దులను చర్చ లేకుండా ఆమోదించారు. రూ. 64వేలకోట్ల వినియోగానికి సంబంధించిన కీలకమైన ద్రవ్య వినిమయ బిల్లును కూడా చర్చ లేకుండా ఆమోదించటం ప్రమాదకరం. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఇలా జరగటం మొదటిసారి. ప్రజాసమస్యలపై చర్చ పూజ్యమయింది.

ప్రపంచబ్యాంకు విధానాలు రాష్ట్రంలో చాపక్రింద నీరులా విస్తరిస్తున్న కాలమిది. కార్మికులు, ఇతర శ్రామికులు భారాలతో కృంగిపోతున్నారు. పాలకులు చెవులుండీ, వినలేని బధిరులు. తమంతతాము ప్రజల సమస్యల పరిష్కారానికి పూనుకోరు. అందుకే కార్మికులే రాష్ట్ర రాజధానికి 'ఛలో అసెంబ్లీ' నినాదంతో చీమల బారుల్లా తరలివచ్చారు. హైదరాబాద్ పాలకుల అధికారపీఠం. ప్రదర్శనలు, నినాదాలు, సభలు, సమావేశాలతో భాగ్యనగరం హోరెత్తింది. మార్చి 20వ తేదీ ఒక్కరోజే 9 ప్రదర్శనలు జరిగాయి. శ్రామికుల ఆగ్రహానికి ఇది దర్పణం. సిఐటియు అనుబంధ సంఘాలే మార్చి 1-20 మధ్య 12 ప్రదర్శనలు జరపాయి. ఇంకా పలు ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు, వాణిజ్య, వ్యాపార సంఘాలు విడివిడిగా పలు రూపాలలో హైదరాబాద్‌లో ఆందోళనలు నిర్వహించారు.

-0-

వివిధ ప్రభుత్వశాఖలలో చాలాకాలంగా పనిచేస్తున్న పార్ట్‌టైం, కంటింజెంట్, ఎన్ఎంఆర్ కార్మికులు, వ్యవసాయ మార్కెట్ సెక్యురిటీగార్డులు, నిరంతర విద్యా ప్రేరక్‌లు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరాలోని కాంట్రాక్టు కార్మికులు, అంగన్‌వాడీ కాంట్రాక్టు సూపర్‌వైజర్లు, ప్రాథమిక వ్యవసాయపరపతి సంఘాల ఉద్యోగులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు; వైద్య, ఆరోగ్య రంగం కాంట్రాక్ట్ ఉద్యోగులు, థర్డ్‌పార్టీ కాంట్రాక్టు ఉద్యోగులు, వ్యవసాయ మార్కెటింగ్ యార్డులలోని సెక్యూరిటీగార్డులు, హమాలీ, భవననిర్మాణం; గిరిజనులు, మైనారిటీలు వగైరా పలు రంగాల వారు పెద్ద సంఖ్యలో ఈ కాలంలో 'హైదరాబాద్' తరలివచ్చారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మికుల వేతన సమస్యపై నిరవధిక నిరాహారదీక్షలూ ఈ కాలంలోనే జరిగాయి. ధర్నాల చౌక్ ఇందిరాపార్కు వద్ద ధర్నాలు చేశారు. అంగన్‌వాడీలు రాష్ట్రంలోని కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించారు.

మున్సిపల్ కార్మికులు 48గంటల ధర్నా నిర్వహించారు. చద్దిమూటలు, చంకన పసిపిల్లలతో రెండు పగళ్ళు, ఒక రాత్రి నిరవధిక ధర్నా చేశారు. వందలాది మహిళలు కూడా రాత్రంతా



ధర్నా శిబిరంలోనే గడిపారు. అయినా పాలకులు కరుణించలేదు.

ఆగని రైతాంగ ఆత్మహత్యలు, గ్రామీణ ప్రజలను కలవరపరుస్తున్నాయి. సిమెంటు, పప్పులు, బియ్యం వగైరాల ధరలకు రెక్కలొచ్చాయి. వేరొకవైపున రైతాంగం పండించిన కూరగాయలు, ప్రత్తి, మిర్చి, ఉల్లిధరలు అధమస్థాయికి పడిపోయాయి. జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ పథకానికి ఎంపికైన 13 జిల్లాలలో పనివారి గుర్తింపు, వారికి జాబ్‌కార్డులు ఇచ్చే పని నత్తనడకన సాగుతున్నది. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల స్కాలర్‌షిప్స్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. పట్టణ ప్రజల నడ్డివిరిచే 'జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్' వివరాలు ఆందోళన పరుసున్నాయి. ఐరిష్ ఫోటోల సాకుతో 60లక్షల మంది పట్టణ తెల్లకార్డు హోల్డర్లకు రేషన్ తిరస్కరిస్తున్నారు. నిర్వాసితుల సమస్యలు, బాక్సయిట్ సమస్య, ఇంకా జి.వో.610 వంటి పలు అంశాలు అసెంబ్లీలో చర్చించి పరిష్కరిస్తారని ఆశించిన వారికి నిరాశే మిగిలింది.

***

అసెంబ్లీ సమావేశాల కాలంలోనే జిల్లాలలోనూ పలు ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయి. జిల్లాలలో పోరాటాల ద్వారా వ్యక్తమయ్యే డిమాండ్లు అసెంబ్లీని చేరి పాలకుల దృష్టినాకర్షిస్తాయన్నది బాధితుల ఆశ.

అక్రమ లేఆఫ్‌ను ఎత్తివేయాలని విజయనగరంజిల్లా ఫేకరు కార్మికులు కుటుంబాలతో తరలివచ్చి జిల్లా కలెక్టరేట్ ముందు 4రోజులు సామూహిక ధర్నా చేశారు. చివరిరోజు కలెక్టరేట్‌ను దిగ్బంధించారు. ఐనా సమస్య పరిష్కారం కాలేదు. సింగరేణిలో వేతన ఒప్పందం జరిగి 4మాసాలు గడుస్తున్నా వేతన బకాయిలు ఇవ్వలేదు. ఈ సమస్య సాధనకు పోరాటం తప్పలేదు.

మ్యాచ్‌ఫిక్సింగ్ జరిగిందా? : శాసనసభ జరిగిన తీరు పరిశీలిస్తున్న వారికి ఈ అనుమానం వస్తున్నది. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చూడటం పాలకుల వ్యూహం. ప్రధాన విపక్షానిది కూడా అదే వైఖరి. ఈ పరిస్థితి కాంగ్రెస్‌కి బాగా కలిసొచ్చింది.

రాష్ట్ర ప్రజలు, కార్మికులను ఆందోళన పరుస్తున్న సమస్యలపై చర్చకు అసెంబ్లీలో అవకాశాలు కుదించుకుపోతున్నాయి. తక్షణ ప్రజా సమస్యలు కానివి ప్రధానంగా రంగం మీదకు వచ్చాయి. కాదు పాలకులు తెస్తున్నారు. కార్మికులు, కర్షకులు, హరిజన, గిరిజన, విద్యార్థి, మహిళా సమస్యలు పట్ల పాలకులు శీతకన్ను వేశారు. వీరి సమస్యలకు మూలం ప్రపంచబ్యాంకు విధానాలు. ఈ సమస్యలపై చర్చ అంటే పాలకులకు ప్రాణప్రదమైన ప్రపంచబ్యాంకు సంస్కరణల గుట్టు రట్టు చేయడమే. సమస్యల పరిష్కారాలు, ప్రత్యామ్నాయాలపై చర్చ నడిస్తే కొంపలు ఆరిపోతాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. ఈ ప్రమాదం నివారించాలి. ఎలా?

నీవు దొంగ అంటే... నీవు అంతకంటే పెద్ద దొంగవని నిందించుకున్నారు. ఆవేశపూరిత ప్రసంగాలు చేశారు. రాజశేఖరరెడ్డి, చంద్రబాబుల మధ్య అంతిమంగా రాజీ కుదిరింది. ఇంతజరిగినా ఎక్కడా ప్రపంచబ్యాంకు పేరును కాంగ్రెస్, టిడిపి, బిజెపి, టిఆర్ఎస్‌లు వుచ్చరించలేదు. ఈ అంశంలో పాలకులు జాగ్రత్తపడ్డారు. ఈ పోరులో మరి విస్మరించబడింది- రాష్ట్ర ప్రజలు, వారి ప్రయోజనాలే.

టిడిపికి ప్రత్యామ్నాయ విధానాలు లేవు. అధికారంలో వున్నప్పుడు వారూ కాంగ్రెస్ బాటనే నడిచారు. ప్రపంచబ్యాంకు సంస్కరణలకు రాష్ట్ర ప్రయోజనాలు బలిపెట్టారు. కార్మికుల హక్కులు కాలరాచారు. 2000లో విద్యుత్ ఉద్యమకారులపై కాల్పులు జరిపి ముగ్గురి ప్రాణాలు బలిగొన్నారు. ఆనాడు నేటి

ముఖ్యమంత్రి వై.ఎస్. చంద్రబాబును వ్యక్తిగతంగా నిదించాడు. ప్రపంచబ్యాంకు నంస్కరణలను కాదని మనం గుర్తించుకుందాం.

***

వర్షాకాల సమావేశాలలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అంశంలోనే సమయం గడిచిపోయింది. ముందుగా అన్నిపక్షాల సమావేశం నిర్వహించి, ఏకాభిప్రాయ సాధనతో ఆ జి.ఓ. తెచ్చి వుండాలి. అపుడు ప్రాంతీయ ఆందోళనలకు ఆస్కారం ఉండేది కాదు. సభా సమయం వృధా అయ్యేది కాదు. ఈ ప్రజాస్వామిక పద్ధతిని పాలకులు ఉల్లంఘించటవే ఈ స్థితికి కారణమయ్యింది.

శ్రీపాద సాగర్ (ఎల్లంపల్లి) ప్రాజెక్టు అవినీతి సమస్య పైనే 45రోజుల బడ్జెట్ సమావేశాలలో 18రోజులు గడచి పోయాయి. అయినా సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది. అవినీతిని తప్పక వెలికితీయాల్సిందే. కానీ అధికార పక్షానికి చిత్తశుద్ధి లేదు. రకరకాల వాదనలతో చర్చను ప్రక్కదోవ పట్టించే యత్నం చేసింది. ఫైళ్ళను సభ ముందుం చేందుకు తిరస్కరించింది. సభలో దీర్ఘకాలం గొడవ తర్వాత ఫైళ్ళు ఇరిగేషన్‌శాఖ మంత్రివద్ద వుంచుతానంది. స్పీకర్ వద్ద వుంచేందుకు తిరన్కరించింది. పారదర్శకతను వదిలేసింది. వేరొకవైపున ప్రధాన ప్రతిపక్షం వ్యక్తిగత విమర్శలతో పొంతన లేని వాదనలతో కాలం వృధా చేసింది.

ప్రజల వెంటే వామపక్షం :

నభా నమయం వృధా చెయ్యటంలో తిలా పాపం తలా కొంచం అంటున్నారు కొందరు. ఈ నేరంలో వామవక్షాలకు పాత్ర వుందని నిందిస్తున్నారు. ఇది వాస్తవ విరుద్ధం. ప్రజల సమస్యలను సభలో చర్చకు ప్రయత్నించింది వామపక్షాలే! గంగవరంలో పోలీసుదాడి జరుగుతుండగానే ఈ దుర్మార్గాన్ని సభ దృష్టికి తెచ్చింది సిపిఐ(ఎం) సభ్యులే! ఆతర్వాతే సభలో ఈ అంశంపై చర్చ



సాగింది. వామపక్షాల శాసనసభ్యులు ధర్నా శిబిరాలలో ప్రసంగించారు. శాసనసభలో మంత్రులకు, అధికారులకు సమస్యల వినతిపత్రాలు ఇవ్వటంలో సహకరించారు. కొద్ది అంశాలే అసెంబ్లీలో ప్రస్తావనకు నోచుకున్నాయి. అదీ సిపిఐ(ఎం)- వామపక్ష నేతల చొరవ పైనే! కానీ వామపక్షాల సంఖ్యాబలం తక్కువ. అధికారపార్టీ, ప్రధాన ప్రతిపక్షాన్ని ప్రజాసమస్య చర్చలవైపు మళ్ళించగల అవకాశం తగ్గిపోయింది. సభలో వామపక్షాల బలం పెరగటవే ఈ సమస్యకు సరైన పరిష్కారం. సిపిఐ(ఎం) వామపక్షాలు రూ.400ల కోట్ల అవినీతి సమస్యకు దూరంగా వుండజాలవు. ఫైళ్ళు బయటపెట్టాలని పట్టుబట్టారు. ఫైళ్ళు స్పీకరు ముందుంచాలన్న వాస్తవిక అంశానికి కట్టుబడి వున్నారు.

-0-

కార్మికుల డిమాండ్లు కొత్తవి కావు. చంద్రబాబునాయుడు కాలం నుండి సాగుతున్నవే. అధికారంలోకి వచ్చేందుకు పాదయాత్రలు, సభలు, సమావేశాలలో వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రజలకిచ్చిన వాగ్దానాలే. పల్లెబాట, నగరబాటలలోని బానసలే. వేలాదిమంది కార్మికవర్గం హైదరాబాద్‌కు తరలిరావటం వ్యయ ప్రయాసలతో కూడిందే. కొలవుకు శలవు. వేతనాల కోతకు సిద్ధమై తరలివస్తున్నారు. వారికి మరో మార్గం లేదు. ఆందోళనకారుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. పలు సందర్భాలలోపోలీసులను ప్రయోగించి నిరంకుశంగా వ్యవహరించింది.

“ప్రతిపక్షం కొండను త్రివ్వి ఎలుకను కూడా పట్టలేక పోతుందని” ముఖ్యమంత్రి ఎద్దేవా చేయటం అభ్యంతరకరం. దొంగదొరక లేదు కాబట్టి దొంగతనం చేయడం సరైనదని పాలకుల ఉద్దేశ్యమా? కళ్ళు మూసుకొని పాలు త్రాగే పిల్లి తననెవరూ చూడటం లేదని భ్రమించినట్లే వుంది పాలకుల వైఖరి. రూ.400కోట్ల అవినీతి చిన్న విషయం కాదు. అన్ని పార్టీలు కలసి అవినీతిని నిరోధిస్తే ప్రజలు సంతోషిస్తారు. కానీ అవినీతిలో సిద్ధహస్తులైన కాంగ్రెస్, టిడిపి నేతలు తాము కడిగిన ముత్యాలమంటే ప్రజలు నమ్మరు.

చంద్రబాబు అధికారంలో వున్నప్పుడు తనపై, తన ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ప్రతిపక్షం విమర్శలను సహించలేదు. బుకాయింపులతో అసెంబ్లీని నడిపాడు. 2004 ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు తమ తీర్పుతో టిడిపిని నేటికీ కోలుకోకుండా చేశారు. పద్ధతులు మార్చుకోకుంటే తమకూ అదే గతి తప్పదని ప్రస్తుత పాలకులు గుర్తించాలి.

- వై.సిద్ధయ్య,
సిఐటియు రాష్ట్ర కార్యదర్శి

డాక్టర్... డాక్టర్...

వాడిపోకండి

ఎండాకాలం జాగ్రత్తలు

ఎండల వల్ల చెమటకాయలు వంటి అతి చిన్న సమస్యలనుంచి వడదెబ్బ వంటి ప్రాణాంతకమైన సమస్యల వరకూ ఏవైనా కలగవచ్చు. వీటిమీద సరైన అవగాహన ఉంటే సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుని బయటపడవచ్చు. ఎండాకాలంలో కనిపించే సాధారణ అనారోగ్య సమస్యల గురించి...

వేడి వల్ల వచ్చే జ్వరం : ఇది వయసు మళ్లిన వాళ్ళల్లో, పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంది. జ్వరం హఠాత్తుగా మొదలై 101-104 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు చేరుకుంటుంది. జ్వరం ఇలాగే వారం పదిరోజులు కొనసాగితే మగత, స్తబ్దత మొదలైన మానసిక లక్షణాలు సైతం చోటు చేసుకుంటాయి. అలాగే కాళ్లుచేతులు వణుకటం, బిగదీసుకుపోవడం కూడా జరగొచ్చు. ఈ రకమైన జ్వరానికి ఇతర కారణాలను ఊహిస్తూ చికిత్స తీసుకుంటే ఎంతకీ తగ్గకపోగా, కోమాలోకి పోయి మరణం అనివార్యమవుతుంది. ఆ స్థితిరాకుండా బాధితుడికి మొదట చల్లని వాతావరణం ఏర్పాటు చేయాలి. అలాగే శరీర లవణ సమతుల్యతను కాపాడాలి.

కండరాల నొప్పులు : ఉష్ణోగ్రత అధికంగా ఉండే వాతావరణంలో నివసించే వారికి శరీరంలో లవణాలుబైటికి పోయి కాళ్లు, పిక్కలు, ఛాతీ, చేతులు మొదలైన వాటిలో సలుపులు, తీపులు మొదలవుతాయి. కాస్త ఉప్పు కలిపిన మజ్జిగను తీసుకుంటే ఇవి నెమ్మదిస్తాయి.

కళ్లు తిరగడం : వాతావరణంలో ఉష్ణోగ్రతతోపాటు తేమ కూడా అధికంగా పెరిగడం వల్ల బాగా ఎండలో తిరిగే వారికి హఠాత్తుగా కళ్లుబైర్లు కమ్మినట్లవుతాయి. ఆ సమయంలో స్పృహ తప్పే అవకాశముంది. చల్లటి వాతావరణంలో శవాసనంలాగా శరీరాన్ని రిలాక్స్ చేసి కొద్దిసేపు పడుకోవటం దీనికి సరైన చికిత్స.

బడలిక, అలసటలు : అధిక ఉష్ణోగ్రత వలన శరీరంలోని నీరు చెమటరూపంలో ఆవిరైపోవడం, దానితోపాటు అవసరమైన లవణాలు కూడా వెళ్లిపోవడం వంటి వాటివలన ఈ స్థితి ఏర్పడుతుంది. నీరసం, నిస్సత్తువ, తలనొప్పి, ఆకలి మందగించడం, తల తిరుగుతున్నట్లుగా అనిపించడం, చర్మం తెల్లగా, చల్లగా, తేమగా అనిపించడం, నాడి బలహీనంగా తగలడం, రక్తభారం బాగా తగ్గిపోవడం మొదలైన లక్షణాల ద్వారా ఈ స్థితిని గుర్తించవచ్చు. ఉప్పు కలిపిన మజ్జిగను తీసుకోవడం, చల్లని వాతావరణంలో సేదదీరడం, ఫలరసాలను తీసుకోవడం మొదలైనవి దీనికి తరుణోపాయాలు.

వడదెబ్బ : వడదెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, కళ్లు తిరగడం, వాంతి అవుతున్నట్లుండటం, మూర్ఛ మాదిరిగా కాళ్ళు, చేతులు బిగదీసుకుపోవడం, చూపు మసకబారడం లక్షణాలు కనిపించి చివరకు హఠాత్తుగా స్పృహ తప్పుతుంది. ఉష్ణోగ్రత మీద నియంత్రణ తప్పడం వలన స్వేద ప్రవృత్తి ఆగిపోతుంది. చర్మాన్ని తాకి చూస్తే జ్వరంతో కాలిపోతుంటుంది. బిపి తక్కువగా ఉంటుంది. వడదెబ్బ తగిలినప్పుడు ప్రథమ చికిత్సగా ముందు బాధితుడిని చల్లని నీడగల ప్రదేశంలోకి మార్చాలి. బట్టలన్నీ తీసివేసి తడిబట్టతో శరీరాన్ని తుడిచి, విసనకర్రలతో విసరడం, ఫ్యాన్ పెట్టడం చేయాలి. కాళ్లు, చేతులలో రక్త ప్రసరణ కొనసాగించడానికి తేలికగా మసాజ్ చేస్తే మంచిది. మత్తు మందులనూ, ఆల్కహాల్‌ను ఎట్టి పరిస్థితులలో ఇవ్వకూడదు. ఉప్పు, పంచదార కలిపిన నీళ్లను, కొబ్బరి నీళ్లను తాగడానికి ఇవ్వాలి. మహాశశరపానకం, షడంగ పానీయం, చందనాది చూర్ణం, ఇవన్నీ వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి వాడే ఆయుర్వేద ఔషధాలు, వీటిని వైద్య సలహా ప్రకారం ప్రతిదినం వాడితే మంచిది.

డా॥ చిరుమామిళ్ల మురళీ మనోహర్, ఎం.డి., (ఆయుర్వేద)
హైదరాబాద్.

ఉద్యమ వార్తలు

సస్పెన్షన్స్ ఎత్తివేసే వరకు ఆందోళన

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులపై విధించిన ఏకపక్ష సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నారు. దీనిలో వందలమంది విద్యుత్ కార్మికులు పాల్గొంటున్నారు.

13-3-06న చింతూరు సెక్షన్ కార్మికుల సమస్యలపై చింతూరు ఎఇ సాయిరాంతో యూనియన్ జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్, డివిజన్ కార్యదర్శి బి.వెంకటరాజులు చర్చిస్తుండగా సదరు ఎఇ అసహనంతో రెచ్చిపోయి యూనియన్ నాయకులను పరుష పదజాలంతో దూషించారు. జిల్లా అధ్యక్షుణ్ణి ఉద్దేశించి 'నీవు కాంట్రాక్టు కార్మికుడివి..నీతో మాట్లాడాల్సిన అవసరం లేదు..నీ లెక్క ఎంత' అంటూ రమేష్‌ను కుర్చీనుండి నెట్టివేసి, చేయి చేసుకున్నాడు. అడ్డుపడి ఆపుటకు ప్రయత్నించిన డివిజన్ కార్యదర్శి వెంకటరాజుపై కూడా చేయి చేసుకున్నాడు. ఐక్య ఉద్యమ అవసరాల రీత్యా ఈ సమస్యను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని యూనియన్ నాయకులు రెండురోజులపాటు ప్రయత్నించారు.

అందుకు సానుకూలంగా స్పందించక కొందరు అవినీతి అధికారుల ప్రోద్భలం, ప్రోత్సాహంతో, అన్యాయంగా యూనియన్ నాయకులపై తప్పుడు ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. హడావుడిగా కేవలం ఒకేరోజులో డిపార్ట్‌మెంట్ ఎంక్వైరీ ఏకపక్షంగా నిర్వహించారు. దాడికి గురైన రమేష్ యొక్క వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా విచారణ ముగించి డివిజనల్ ఇంజనీర్‌పై ఒత్తిడి తీసుకువచ్చి రూల్స్‌కు విరుద్ధంగా ఇద్దరు నాయకులను సస్పెండ్ చేయించారు.

దీనిపై స్పందించిన యుఇఇయు మరియు సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు భద్రాచలం వచ్చి ధర్నా, ఆందోళన చేస్తున్న కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. ఇంత జరుగుతున్నా దీనిపై స్పందించాల్సిన డివిజనల్ ఇంజనీరు మరియు క్రిందిస్థాయి అధికారులు ఎవరూ విధులకు హాజరుకాలేదు.

ఈ అక్రమ సస్పెన్షన్స్ ఎత్తివేసే వరకూ ఆందోళన కొనసాగిస్తూనే, జిల్లాస్థాయిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నామని జిల్లా నాయకులు తెలిపారు.

రాష్ట్ర డిప్యూటీ జనరల్‌సెక్రటరీ ఎన్.కిరణ్, యూనియన్ జిల్లా కార్యదర్శి బి.వి.ఎస్.మూర్తి, గౌరవాధ్యక్షులు మాటూరి రాంచందర్‌రావు, సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.క్రిష్ణరావు, బి.సత్యనారాయణ, పట్టణ డివిజన్ సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు కె.క్రిష్ణమూర్తి, ఎం.బి.నర్సారెడ్డి, దాకి శేషావతారం, బి.వెంకటరెడ్డి, చంద్రకుమార్ జిల్లా నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కనీసవేతనం లేకుంటే టెండర్లు రద్దు

ఫిబ్రవరి 25న చిత్తూరు ఎన్జీవో హోమ్‌లో క్రిష్ణ అధ్యక్షతన మెడికల్, హెల్త్ కాంట్రాక్టుకార్మికుల చిత్తూరుజిల్లా సదస్సు జరిగింది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌కు చెందిన జిల్లాలోని హాస్పిటల్స్, అర్బన్ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, టీచింగ్ హాస్పిటల్స్ మెడికల్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనం, జిల్లా కలెక్టరు నిర్ణయించిన కనీసవేతనం కంటే తక్కువ టెండర్లను కాంట్రాక్టర్లు వేస్తే ప్రభుత్వ అధికారులు అంగీకరించరాదని, ఆ విధంగా వేసిన టెండర్లను రద్దుచేసి కనీసవేతనాలను అమలు చేయాలి.

జీతం పెంచాలి

ఫిబ్రవరి 19న చిత్తూరులో యుటిఎఫ్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్యదర్శుల సదస్సు జరిగింది. బాబుశరత్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య, చిత్తూరు డివిజన్ నుండి రమేష్, గిరిజ, రాధిక, మనోరంజనీ, చంద్రకళ, అల్లెబ్బ, చిట్టిబాబు, గోపి, బసవరాజు, వెంకటేశు మరియు సిఐటియు చిత్తూరుపట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె.బాలసుబ్రమణ్యం, గంగాధర గణపతిలు మాట్లాడారు. నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లాలోని చిత్తూరు, తిరుపతి, మదనపల్లె డివిజన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్యదర్శులు 100మంది పాల్గొన్నారు.

పోరుబాటలో దడవాయిలు

దడవాయి (వేమెన్స్) యూనియన్ రాష్ట్ర ధర్నాలో ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్.



ఫిబ్రవరి 13న వరంగల్ జిల్లా మహబూబాబాద్‌లో దడవాయిలు ధర్నా

కాంట్రాక్ట్ వర్కర్స్ కనీసవేతనం ఇవ్వాలి

మార్చి 18న ఉప్పల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ 500మందికి కనీసవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ నాగభూషన్ రావు, కమీషనర్ ఎంఎస్ఎస్.సోమరాజు గార్లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరికి జి.ఓ.40 ప్రకారం రూ.2386లు ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఆటోలకు ఇన్సూరెన్స్ కొనసాగించాలి

వరంగల్ జిల్లాలో ఎపి ఆటో&ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మార్చి 10న యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ఎండిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

పనిభద్రత కల్పించాలి

వ్యవసాయ మార్కెట్ల కమిటీలలో, చెక్‌పోస్టులలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కనీసవేతనాలు, పనిభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర ధర్నాలో వేలాదిమంది పాల్గొని జయప్రదం చేశారు. యూనియన్ ప్రతినిధివర్గం సిపిఎం ఎంఎల్ఎలు తమ్మినేనివీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, సున్నంరాజయ్యల ఆధ్వర్యంలో మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణగారికి వినతిపత్రాన్ని ఇచ్చారు. జి.ఓ.40 ప్రకారం కనీసవేతనం రూ.2386/- అమలు చేసే విధంగా ఈరోజే జి.ఓ. విడుదల చేస్తానని యూనియన్ ప్రతినిధి వర్గానికి మంత్రి హామీ ఇచ్చారు. జీతాలు పెంచుతూ జి.ఓ. విడుదల చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం పట్ల సంఘం హర్షం ప్రకటించింది.

పోరాటాల ద్వారానే హక్కుల సాధన



యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరుజిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగుల అవగాహన సదస్సు రామమూర్తినగర్ మిలీనియం సబ్‌స్టేషన్‌లో జరిగింది. సదస్సుకు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ యు.శివప్రసాద్ అధ్యక్షత వహించారు. యూనియన్ పతాకాన్ని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు ఆవిష్కరించారు. సదస్సులో ఎపియస్ఇబి ఇంజనీర్ల సంఘం నెల్లూరు శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీమన్నారాయణ, ఏ.పి.పవర్ డిప్లమా ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.శేషారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, ఎపిఎస్ఇబి ఇంజనీర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హరిబాబు.

బుష్ గోబ్యాక్

అమెరికా అధ్యక్షుడు బుష్ రాకను నిరసిస్తూ సిఐటియు ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రాగాటూల్స్, భోలక్‌పూర్ వద్ద బుష్ దిష్టిబొమ్మ దగ్ధం

ట్రెజరీ ద్వారా వేతనాలివ్వాలి

ఎ.పి.మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయీస్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా సదస్సు మున్సిపల్ కార్మికులకు, ఉద్యోగులకు ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను, ఎన్ఎంఆర్‌లను, పార్ట్‌టైమ్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని, పారిశుధ్య కార్మికుల వారసత్వహక్కు పునరుద్ధరించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని సదస్సు డిమాండ్ చేసింది.

ప్రెస్‌ని అభివృద్ధి పరచాలి



పాఠ్యపుస్తక ముద్రణాలయం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న యూనియన్ (సిఐటియు) నాయకులు.

బీడీ కార్మికుల కూలీరేట్లు పెంచాలి

మహబూబ్‌నగర్‌జిల్లాలో బీడీ కార్మికులకు కూలీరేట్లు పెంచాలని, నెలకు 26రోజుల పని కల్పించాలని, పిఎఫ్ అమలు చేయాలని బీడీ కార్మికసంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిరాహారదీక్షలు 3రోజులు జరిగాయి.



భద్రాచలంలో మార్చి 11,12 తేదీలలో సిఐటియు ఖమ్మంజిల్లా కౌన్సిల్ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.జె.రమేష్, కల్యాణం వెంకటేశ్వరరావు

నూతన కార్యాలయం ప్రారంభం



రామగుండం ఇండస్ట్రీయల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం స్వంత కార్యాలయాన్ని రామగుండం, ఎన్‌టిపిసిలో నిర్మించుకుంది. మార్చి 6న నూతన కార్యాలయాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వీరయ్య ప్రారంభించారు. సిఐటియురాష్ట్ర ఉపాధ్యక్షులు బి.బిక్షమయ్య సిఐటియు పతాకాన్ని ఎగురవేశారు. సమావేశానికి యూనియన్ అధ్యక్షులు టి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు.



జెఎసితో ఆర్టీసి మేనేజిమెంటు చేసిన ఒప్పందాన్ని అమలు చేయాలని గుంటూరులో ఆర్టీసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరాహారదీక్షలు

కడప డివిజన్ ఐసిఇయు సిల్వర్ జూబ్లీ సందర్భంగా మార్చి 5న జీవన్ కళా భారతిలో సీనియర్ ఉద్యోగులను సన్మానిస్తున్న కె.వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి, ఎఐఐఇఎ, సౌత్‌జోన్ జనరల్ సెక్రెటరీ కె.రమేష్ తదితరులు.

అంగన్‌వాడి క్లాసులు

ప్రకాశంజిల్లా పర్చూరు ప్రాజక్టు స్థాయి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అవగాహన తరగతులు ఇంకొల్లు జిల్లా పరిషత్ హైస్కూలు నందు జరిగాయి.

ఈ క్లాసులకు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు వై.పద్మావతి ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. "ప్రపంచీకరణలో -సంఘం ఆవశ్యకత" అంశాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్.ప్రభుదాస్, "ప్రపంచీకరణ- మహిళలపై ప్రభావం" అంశాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి కారసాయి సుబ్బరావమ్మ బోధించారు.

ప్రజానాట్యమండలి కళాకారులు ఎస్.అనిల్‌కుమార్, రావి రమేష్‌లు ఆలపించిన గీతాలు ఉత్తేజాన్నిచ్చాయి. ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి ఎన్.శివనాగేంద్రం నిర్వహణ బాధ్యతలను నిర్వహించారు.

గుదిమళ్ళ గ్రామ పంచాయితీ

ఖమ్మం జిల్లా

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో...

కా॥సుందరయ్య

శ్రీతమ్మినేని వీరభద్రం
ఎం.ఎల్.ఎ., ఖమ్మం

శ్రీపేరం వెంకటేశ్వర్లు
సర్పంచ్

అభివృద్ధి పనులు :

1) మండల E.A.S గ్రామపంచాయితీ EFC, SFC, SGRY నిధులు రూ. 5 లక్షలతో సి.సి. రోడ్లు చేపట్టడం జరిగింది. 2) ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కొరకు 18 లక్షలతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. 3) ZPEAS నిధులలో రూ. 3 లక్షలతో అంచనాలు పంపించడం జరిగింది. 4) IAY కోటాలో శ్రీ తమ్మినేని వీరభద్రం, ఎం.ఎల్.ఎ గారి సహాయంతో 50 పక్కా గృహాలు మంజూరు చేయటం జరిగింది. 5) ZPEAS రూ.2 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం చేయటం జరిగింది. 6) రూ.3 లక్షలతో పైపు లైను బోరు మోటారు చేయించడం జరిగింది. 7) రూ. 8 లక్షలతో 3 చెక్ డ్యామ్‌లు చేపట్టడం జరిగింది. 8) SGRY & EAS నిధులు రూ.3 లక్షలతో సిసిరోడ్డు చేయించడం జరిగింది. 9) NFFW నిధులు రూ.4,60,000 లతో ఊరు చెరువు కట్ట రిపేరు మరియు గుదిమళ్ళ నుండి మున్నేరు వరకు గ్రావెల్ పోయించడం జరిగింది. 10) రూ.5,25,000 లతో నంద్యా తండాలో సిసిరోడ్డు చేపట్టడం జరిగింది. 11) 1,50,000 లతో నంద్యా తండాలో బోరు పైపులైను చేపట్టుటకు ప్రతిపాదనలు పంపటం జరిగింది. 12) జె.బి. నిధులు 2 లక్షలతో సైడు కాలువ చేపట్టటం జరిగింది. 13) రూ. 2 లక్షలతో ఎస్.సి. మరియు బిసి కాలనీల్లో అంతర్గత రహదారులు చేపట్టడం జరిగింది. 14) రూ. 2 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టటం జరిగింది. 15) 4,25,000 రూ.లతో ఎస్.సి. కాలనీలో కమ్యూనిటీహాలు చేపట్టటం జరిగింది. 16) 1 లక్ష రూ.లు కమ్యూనిటీ హాలు ప్రహరీ నిర్మాణంకు మంజూరి అయినవి.

ఉద్యమ వార్తలు

కదం తొక్కిన అంగన్‌వాడీలు

పెండింగ్ సమస్యలు పరిష్కారం కోరుతూ వేలాదిమంది అంగన్‌వాడీలు మార్చి 13న కాకినాడలో కదంతొక్కారు. జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చారు. కలెక్టరేట్‌ని దిగ్బంధనం చేసి నిరసన తెలిపారు. నగరంలో ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాకు సంఘం జిల్లా అధ్యక్షులు ఎమ్.వీరలక్ష్మి అధ్యక్షత వహించారు. సంఘం గౌరవాధ్యక్షులు డి.శేషుబాబ్జి, జిల్లా కార్యదర్శి జి.బేబీరాణి ప్రసంగించారు.

ప్రదర్శన అనంతరం ఐసిడిఎస్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేశారు. ఆగ్రహంతో ఉన్న కార్యకర్తలు గేట్లను తోసుకుంటూ వరండాలోకి చేరుకొని బైఠాయించారు. "పిడి రావాలి" అంటూ నినాదాలు చేశారు. యూనియన్ జిల్లా నాయకులు, ప్రాజెక్టు నాయకులు, పిడి, సిడిపిఓలతో చర్చలు జరిపారు.

అన్ని ప్రాజెక్టులకు ఫీడింగ్ నాణ్యతతో, కొలతలు సక్రమంగా సప్లై చేస్తామని, ఆయాలకు టిఎ, డిఎలు చెల్లిస్తామని, ప్రమోషన్‌లు ఇస్తామని, అర్బన్ కార్యకర్తలకు టిఎ చెల్లిస్తామని, కోరుకున్న వారికి బదిలీ ఇస్తామని, ప్రతినెలా ఐదో తేదీలోపు జీతాలు చెల్లిస్తామని, అంగన్‌వాడీలపై వేధింపులు అరికడతామని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీలు ఆందోళన విరమించారు.

ప్లాంటేషన్ కార్మికుల సదస్సు

ఫిబ్రవరి 27న ఖమ్మం జిల్లా సారపాకలో ప్లాంటేషన్ కాంట్రాక్ట్‌కార్మికుల సదస్సు బాబు అధ్యక్షతన జరిగింది. అనంతరం సదస్సు కార్మికుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేసింది. ప్లాంటేషన్ కాంట్రాక్టు వర్కర్లకు కనీసవేతనాల చట్టం ప్రకారం రోజుకి రూ.95.40పైసలు చెల్లించాలని పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, బకాయిలో వున్న వేతనాలు, లీవు డబ్బులు వెంటనే ఇవ్వాలని, వర్కర్లకు ఐడెంటీకార్డులు ఇవ్వాలని, క్యాంటిన్ సౌకర్యం కల్పించాలని తదితర తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సదస్సులో 150మంది వర్కర్లు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటరెడ్డి, నాయకులు బి.మధు, బండారి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, ఎన్.వి.రావు పాల్గొన్నారు.

ఖమ్మంజిల్లా అంగన్‌వాడీ మహాసభ

ఐసిడిఎస్‌ను ప్రభుత్వశాఖగా గుర్తించి స్త్రీ శిశుసంక్షేమ శాఖలో విలీనం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి బి.దేవేంద్ర అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రోజా మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పేద పిల్లలకోసం అంగన్‌వాడీ కేంద్రాలను కొనసాగించాల్సిన విషయాన్ని కోర్టులు కూడా గుర్తించాయని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగాలను కుదిస్తుందని అన్నారు. కుదింపు యత్నాలను అడ్డుకుని ఉద్యోగాలను కాపాడుకోవడానికి అంగన్‌వాడీలు పోరాటాలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కమిటీకి అధ్యక్షురాలుగా బి.దేవేంద్ర, ప్రధానకార్యదర్శి సి.హెచ్.మహాలక్ష్మితో పాటు 30మంది సభ్యులు ఎన్నికయ్యారు.

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో...
మదర్ థెరిసా డిగ్రీ కళాశాల
(APSCHE/SECY/NDC-57/KU-06/2005-06, Dt. 03-06-2005)
కాకతీయ యూనివర్సిటీ వారి అనుబంధ సంస్థ
ఐ.టి.డి.ఎ. రోడ్ భద్రాచలం
మీ పిల్లలబంగారు భవిష్యత్తుకు
Groups :
B.Sc. (Comp.)
B.sc. (BZC.)
B.Com (Gen.)
B.Sc. (MPC)
B.Com (comp)
B.A. (HEP.)
B.Sc. MCCs
S.C., S.T. విద్యార్థులకు ఉచిత విద్య, భోజన వసతి సౌకర్యం కలదు.
బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు.

శ్రామిక మహిళా సదస్సులు

గుంటూరులో మార్చి8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ జరిగింది. అరుణ (ఐద్వా నగర ఉపాధ్యక్షురాలు) అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో జిల్లా శ్రామికమహిళా కన్వీనరు సిహెచ్.ప్రమీల ప్రసంగించారు. ఈ సదస్సులో మధ్యాహ్నభోజన పథకం నిర్వహకుల జిల్లా కన్వీనరు వి.అనీల మాట్లాడారు. మహిళాసంఘం నగర అధ్యక్షులు ఎస్‌కె.మస్తాన్‌బి, అనిత, ఫాతిమా, సుధాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరి పేట డివిజను గణపవరం గ్రామంలో ఐద్వా, శ్రామికమహిళ, యుటిఎఫ్ మహిళా విభాగం సంయుక్తంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సిహెచ్.ప్రమీల మాట్లాడారు. ఈ సదస్సులో ఎం.జగన్నాధమ్మ మహిళాసంఘం డివిజను అధ్యక్షులు, టి.వినోద యుటిఎఫ్ మహిళా విభాగం కన్వీనరు తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సుకు టి.శోభారాణి (అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. జి.సావిత్రి, అరుణ, రావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో మహిళా దినోత్సవం

ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ దృశ్యం

యురేనియం ప్రాజెక్టు ప్రమాదకరం

పీపుల్ ఫర్ ఇండియా ఫోరం కడప ఆధ్వర్యంలో 27-2-2006న కన్వెన్షన్ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లు, కడప దగ్గరలో యురేనియం ప్రాజెక్టు ప్రతిపాదన వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఆదాయాభివృద్ధికి ప్రత్యామ్నాయాలు అనే అంశాలపై వక్తలు మాట్లాడారు. కడప సిఐటియు ఉపాధ్యక్షులు శ్యామ్, కడప ఐసిఇయు ప్రధాన కార్యదర్శి బివిఎస్.రాజు, అధ్యక్షులు ఎ.రఘునాధరెడ్డి పై అంశాలను విశదీకరించారు. సమావేశం యురేనియం ప్రాజెక్టు ప్రతికూల ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారం చేయాలని తీర్మానించింది.

ఆటో సమస్యల పరిష్కారానికి హామీ



వరంగల్ జిల్లాలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ ఉమర్ జలీల్ మార్చి 13న ఎపి ఆటో&ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

భవన నిర్మాణ కార్మికుల ప్రదర్శన

నెల్లూరు జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం మార్చి4న రాష్ట్ర ఫెడరేషన్ పిలుపు మేరకు నెల్లూరులో జరిగిన ప్రదర్శనలో సుమారు 3వేలమంది పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా అధ్యక్షులు బి.సుబ్బన్న, కార్యదర్శి ఎం.గురవయ్య, జిల్లా కన్వీనరు ఎం.భాస్కర రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు డి.గోవిందరాజు పాల్గొన్నారు.

ఫేకర్ కార్మికుల 84గంటల పోరు



"2000 ఒప్పందం రద్దు చేయాలి-అక్రమ లే-ఆఫ్ ఎత్తివేయా"లంటూ ఫేకర్ కార్మికులు వారి కుటుంబాలు 2003 నవంబర్ 12 నుండి పలు పోరాటాలు చేస్తున్నారు. 2000 ఒప్పందం పేరున ఫేకర్ యాజమాన్యం పర్మినెంట్ కార్మికులను సహితం ఎప్పుడు పడితే అప్పుడు డిస్ఎంగేజ్ చేస్తున్నది. 2000 ఏప్రిల్ నుండి ఇంతవరకు గత ఆరు సంవత్సరాల్లో యాజమాన్యం ఫేకర్ను 25సార్లు లేఆఫ్ చేసింది. మొత్తం 1050 రోజులు లేఆఫ్ చేసింది. అంటే ఆరు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు లేఆఫ్ చేసిందన్న మాట. పర్మినెంట్ కార్మికులకు నెలకు 12రోజులు, 18రోజులు పని దొరుకుతుంది. కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి మరీ అధ్వాన్నం. ఏ నెలా 5నుండి 10రోజుల లోపే పని దొరుకుతుంది. అయినా కాంట్రాక్టు కార్మికులు ప్రతిరోజూ ఫ్యాక్టరీకి వచ్చి తీరాల్సిందే. ఈ పరిస్థితుల్లో ఏ నెల ఎంత జీతం వస్తుందో, దాన్ని ఎలా ఖర్చు పెట్టాలో కూడా కార్మికుల కుటుంబాలకు అర్థం కాని పరిస్థితి. ఒకవైపున జీతం తగ్గిపోతుంటే మరోవైపున పిల్లల ఫీజులు, ఇతర ఖర్చులు భారీగా పెరిగిపోతుండడంతో ఫేకర్ కార్మిక కుటుంబాలు బాధలకు గురై ఆందోళనకు పూనుకున్నారు. నేటికి నాలుగు నెలలు రిలేనిరాహారదీక్షలు చేస్తున్నారు.

మార్చి 13,14,15,16 మొత్తం 84గంటలు కలెక్టర్ ఆఫీసు వద్ద నిరవధిక ధర్నా జరిపారు. ప్రతిరోజు 300మంది కార్మికులు, మహిళలు ధర్నాలో పాల్గొన్నారు. అక్కడే వండుకుని, అక్కడే తిని, అక్కడే పడుకున్నారు. అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడంతో 16వ తేదీన కార్మికులంతా పోలీసులను త్రోసివేసి కలెక్టరేట్ లోనికి వెళ్ళి కలెక్టర్ చాంబర్ వద్ద బైఠాయించారు. దీనితో అధికార్లు కదిలి 18వ తేదీకి అడిషినల్ కమిషనర్ను విజయనగరం రప్పించి చర్చలు ఏర్పాటు చేశారు.

18వ తేదీన జరిగిన చర్చల్లో యాజమాన్యం పాత పాటే పాడింది. అడిషినల్ కమిషనర్ కూడా రాష్ట్రంలో ఇంతవరకు ఇంత దారుణమైన ఒప్పందం జరగలేదని చెప్పారు. మొత్తం మూడు సంఘాల్లో ఉన్న కార్మికులంతా ఒక్కటై అడ్హాక్ కమిటీగా ఏర్పడి పోరాడుతున్నారు గనుక చర్చించి పరిష్కరించుకోమని యాజమాన్యానికి చెప్పినా యాజమాన్యం వినలేదు. దానితో చర్చలను 28వ తేదీకి లేబర్ కమిషనర్, హైదరాబాద్ వారి వద్ద వేశారు.

యాజమాన్యం కొమ్ముకాసిన మంత్రి సత్యన్నారాయణ

ఈ సమస్య మొదటి నుండి మంత్రి బొత్ససత్యనారాయణ ప్రతి మాట, ప్రతి చర్చ కార్మికులకు వ్యతిరేకంగానూ, యాజమాన్యానికి అనుకూలంగా ఉన్నది. మంత్రిని కార్మికులు కలిసిన ప్రతి సందర్భంలో యాజమాన్యం కష్టాలను ఏకరువు పెట్టడం, కార్మికులను తప్పు పట్టడం పరిపాటి అయిపోయింది. పైగా సిఐటియు, సిపిఎం నాయకులు వుంటే అంగీకరించనని బహిరంగంగా ప్రకటించటం, కార్మికుల న్యాయమైన పోరాటాన్ని ప్రచురించిన పత్రికలను దూషించడం అలవాటు చేసుకున్నారు. 300 మంది కార్మికులను తీసివేయాలని యాజమాన్యం తరపున మంత్రి వకల్తా పుచ్చుకుని మాట్లాడటం ఇవన్నీ మంత్రి బొత్స సత్యనారాయణ యాజమాన్యం పక్షం వహించాడని నిర్ధారిస్తున్నాయి. తన స్వంత నియోజకవర్గంలో సమస్యను పరిష్కరించకపోగా జఠిలం చేసిన మంత్రిగా, కార్మిక ద్రోహిగా రుజువు చేసుకున్నారు.

అకుంఠిత దీక్షతో పోరాడుతున్న మహిళలు

ఉద్యమం అంతా మహిళలదే. జీతం చాలక బాధలు అనుభవిస్తున్న మహిళలు తమ కష్టాలకు కారణమైన 2000 ఒప్పందం రద్దు కోసం అహరహరం పోరాడుతున్నారు. రాత్రనకా, పగలనకా, ఎండనకా, వాననకా నిత్యం అహోరాత్రులు పోరాడుతున్నారు. మహిళల పట్టుదల, పోరాట పటిమ జిల్లాలో ప్రజలనందరినీ అబ్బురపర్చింది. మహిళలు పోరాటంలోకి వస్తే ఆ పోరాటం శక్తి, సామర్థ్యం ఎంత మహోన్నతంగా ఉంటుందో ఫేకర్ కార్మిక కుటుంబాల మహిళలు రుజువు చేశారు.

అన్ని పార్టీల, అన్ని వర్గాల సంఘీభావం :

ఫేకర్ కార్మికుల పోరాటానికి జిల్లాలో గల అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగసంఘాలు, ప్రజాతంత్ర సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాయి. అన్ని పత్రికలు, ఛానల్స్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. కార్మికుల పోరాటం ప్రారంభించిన దగ్గర నుండి ఇంతవరకు సిఐటియు, సిపిఎం సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నాయి. కార్మికుల పోరాటానికి అడుగడుగునా మద్దతు ఇవ్వడమేగాక ప్రత్యక్షంగా వారి పోరాటంలో పాల్గొంటున్నాయి. నైతిక విజయం కార్మికులకు లభించింది. మంత్రి స్వయంగా యాజమాన్యం కొమ్ముకాయడం వలన ప్రభుత్వపరంగా సమస్య పరిష్కారం కాకుండా అడుగడుగునా ఆటంకాలు కలుగుజేస్తున్నాయి. అకుంఠిత దీక్షతో, మొక్కవోని పట్టుదలతో పోరాడుతున్నా ఫేకర్ కార్మికులు విజయం సాధించి తీరుతారు.

-ఎం.కె.

కలిసివుంటేే... కలదు సుఖం



పూర్వం ఒకపేదవాడు తన పన్నెండేళ్ల కొడుకుని వెంట పెట్టుకుని రోజూ అడవికి వెళ్లి కట్టెలు కొట్టుకుని వాటిని అమ్మి జీవించేవాడు.

కొడుకు కట్టెలు ఏరటంలో, మోపు కట్టడంలో అతడికి సహాయం చేసేవాడు. ఒకరోజు అతడికి బాగా జ్వరం వచ్చి తగ్గలేదు. కొడుకుని పిలిచి-'నువ్వు అడవికి వెళ్లి కట్టెలు తీసుకొనిరా. అమ్మి వచ్చిన దాంతో కడుపునింపుకుందాం' అని చెప్పడంతో కొడుకు అడవికి బయలు దేరాడు. అలా బయలుదేరిన అతడిని దారిలో కొందరు స్నేహితులు కలిసి ఆడుకునేందుకు పిలిచారు.

సాయంత్రందాకా ఆడి కట్టెలు లేకుండా ఇంటికి వచ్చాడు. ఒట్టి చేతుల్తో వచ్చిన కొడుకుని చూసి జ్వరంతో నీరసించిన తండ్రి చెప్పిన పని చేయలేదన్న కోపంతో ఆ కొడుకుని బాగాకొట్టి ఇంటి నుంచి తరిమేశాడు. ఆ పన్నెండేళ్ల కొడుకు ఏడుస్తూ అడివంతా తిరిగి అలసిపోయి ఒక చెట్టుకింద పడుకున్నాడు. ఆ దారంట ఒక వ్యాపారస్తుడు తన సేవకులతో వెడుతూ ఈ పసివాడ్ని చూశాడు.

ఆయనకి పిల్లలు లేరు.

'బాబూ ఎవరు నువ్వు, నాతో మా ఇంటికి వస్తావా?' అని అడిగాడు.

ఆ బాలుడు ఏమాత్రం తడుము కోకుండా ఆయన వెంట వాళ్ల గ్రామం వెళ్లాడు. మంచి భోజనం, వసతి, బట్టలు ఇచ్చాడు. ఆ వ్యాపారి నిన్ను నా కొడుకులా చూసుకుంటాను. వ్యాపారంలో మెళకువలు నేర్పిస్తాను' అని తనతోపాటు వ్యాపారంలోకి దించాడు. ఆయన చెప్పిన దానికి రెట్టింపు తెలివితో వ్యాపారాన్ని అభివృద్ధి చేశాడు ఆ బాలుడు. పెరిగి పెద్దవాడయ్యాడు. తండ్రి, ఇల్లు ఎప్పుడన్నా జ్ఞాపకం వచ్చేవి అంతే. ఒకరోజు ఆ అబ్బాయి సరుకు అమ్మటానికి సంతకి వచ్చాడు. ఆ అబ్బాయి అసలు తండ్రి కూడా కట్టెలు తలపై పెట్టుకుని సంతకి వచ్చాడు. ఆ తండ్రిని కొడుకు గుర్తు పట్టాడు. ఆ తండ్రి కొడుకుని గుర్తుపట్టాడు.

'నాన్న. నన్ను పెంచిన వ్యాపారి ఇంటికి రా. నాతో పాటు అక్కడే వుండవచ్చు' అన్నాడు.

అతడి మాట ప్రకారం ఆరోజు అక్కడే వుండి మర్నాడు తండ్రి తన అడవిలోని ఇంటికి బయలుదేరాడు.

వ్యాపారితో 'నా కొడుకుని నా వెంట తీసుకెడతాను' అన్నాడు కాని వ్యాపారి ఒప్పుకోలేదు.

'అదెలా సాధ్యం. ఇప్పుడు నా వ్యాపారానికి అతడే యజమాని. నా వయసు వుడిగిపోయింది. అతను నా పెంపుడు కొడుకే అయినా స్వంత కొడుకు కంటే ఎక్కువ అన్నాడు.

'కాని వాడు నా స్వంత కొడుకు' అన్నాడు అసలు తండ్రి.

'నా పెంపుడు కొడుకుని నువ్వు తీసుకెళితే నేను ఈ కత్తితో పొడుచుకుంటాను' అంటూ గోడకున్న కత్తిని తీశాడు.

'నా కొడుకుని నాకియ్యకపోతే నేను కత్తితో పొడుచుకుంటాను' అన్నాడు గొడ్డలి మెడపై పెట్టుకుంటూ అసలుతండ్రి.

అప్పుడు ఆ కొడుకు వారిద్దరి మధ్యకి వచ్చి ఇలా అన్నాడు-

నా కోసం మీరిద్దరు చావటం ఎందుకు 'నా తలనే నరుక్కుంటాను' అన్నాడు.

కాని అసలు తండ్రి, పెంపుడు తండ్రి ఇద్దరూ అందుకు ఒప్పుకోలేదు సరికదా 'నువ్వే క్షేమంగా వుంటే చాలు నేనే వెళ్ళిపోతాను' అన్నారు.

ముగ్గురు కన్నీరు కార్చారు.

'అసలు ఎవరన్నా ఎందుకు చావటం. అందరూ కలిసి వుండచ్చుకదా?' అంది వ్యాపారి భార్య పెంచిన మమకారంతో.

అడవిలో వుండే అతని అసలు తండ్రి, తల్లి కూడా వచ్చి వ్యాపారితో హాయిగా ఒకేదగ్గర జీవనం సాగించారు.

నీతి: కలిసివుంటే కలదు సుఖం.

-కాకాని కమల

చిన్నారి చిత్రకారిణి



ఎస్.కె.రుక్సానా,
5వ తరగతి,
D/o. ఎస్.కె.అబ్దుల్ ఖదర్,
ఆర్టీసి కండక్టర్

గిరిజన మహిళపై పైశాచిక దాడి!

కమల మధ్యప్రదేశ్ రాష్ట్రం నిగ్రి జిల్లాలోని ఒక పల్లెలో నివసిస్తున్న గిరిజన స్త్రీ. ఇటీవలే ఆమెపై అగ్రవర్ణ భూస్వాములు పైశాచికంగా దాడి చేశారు. ఆమెను సామూహిక అత్యాచారానికి గురిచేశారు. ఆమె కుడిచేతి వేళ్ళు నరికేశారు. ఇంకా ఆ పాశవిక అనుభవాలు ఆమె జ్ఞాపకాల నుండి తొలగిపోలేదు. శారీరకంగా కూడా ఇంకా కోలుకోలేదు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వుంది. అయినప్పటికీ భూస్వాముల పెత్తందారీతనానికి, పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరాడటంలో మాత్రం ఆమె అలసిపోలేదు. వెనక్కి తగ్గలేదు. అయితే అసలు కమలపై జరిగిన ఈ అత్యాచారానికి, దాడికి దారితీసిన సంఘటన లేమిటి?

2 సంవత్సరాల క్రితం కమల సోదరి మమతపై అగ్రకుల భూస్వాములు కొందరు అత్యాచారం జరిపారు. దీనికి ఏకైక సాక్ష్యం కమల. ఆమె అత్యాచారం గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ముద్దాయిలు కేసు వెనక్కి తీసుకోమని బెదిరించారు. ఆమె ఒప్పుకోలేదు. ఆ నేరానికి ఆమెను వారు శిక్షంచదలిచారు. 5నెలల అనంతరం డిసెంబర్ 2, 2005న కమలపై కూడా అత్యాచారం చేశారు. కమల మరలా పోలీస్‌స్టేషన్ ను ఆశ్రయించింది. కేసు పెట్టింది. అయితే ఆమె భర్త హఠాత్తుగా అదృశ్యమయ్యారు. ఫిర్యాదు వెనక్కు తీసుకోకపోతే ఆమె భర్తను చంపేస్తామని బెదిరించారు. ఆమె కేసును ఉపసంహరించుకోక తప్పలేదు.

-0-

తాలూకా పోలీస్‌స్టేషన్‌లో కేవలం ఆమె దరఖాస్తును స్వీకరించారు. కేసు నమోదు చేసుకోలేదు. కంచె చేనుమేసిన చందంగా ఆమె కంప్లయింట్ సరైనదో కాదో తెలుసుకునేందుకు సంబంధిత అధికారులు గ్రామంలో ఎంక్వైరీ కోసం పంపారు. పోలీసులు కనీసం ఆమెను వైద్యపరీక్షలకు కూడా పంపలేదు.

5రోజుల అనంతరం ఆమె జీవితంలో మరో భయంకర సంఘటన చోటు చేసుకుంది. ముద్దాయిలు ప్రేమ్ నారాయణ్, రఘువంశీ, మన్మోద్ మెహ్రా, రాంసేవక్ సింగ్, దేవిసింగ్, దినేష్ సింగ్ కమల గుడిసెలోకి ప్రవేశించి కేసును వెనక్కు తీసుకోవాలని బెదిరించారు. ఆమె అందుకు ఒప్పుకోకపోవటంతో ఆమె కుడిచేతి వేళ్ళు నరికి, ఆమె గుడిసెకు నిప్పంటించారు.

ఇది జరిగిన అయిదు గంటలకు పోలీసులు రంగప్రవేశం చేశారు. అప్పటికి కమల రక్తం మడుగులో స్పృహ కోల్పోయి పడి వుంది. ఆమెను మొదట తాలూకా ఆస్పత్రికి, తర్వాత భోపాల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స ఆలశ్యం కావటం వల్ల ఆమె కుడి చేతిని మోచేతి వరకు తొలగించారు.

-0-

డిసెంబరు 13, 2005న రాజ్యసభ సభ్యురాలు బృందకారత్ పార్లమెంటులో ఈ విషయాన్ని లేవనెత్తారు. మీడియా ద్వారా సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత మాత్రమే పోలీసులు అత్యాచారం కేసు నమోదు చేశారు. ముద్దాయిలను అరెస్టు చేశారు.

కమల బాధలు ఇక్కడితో ఆగిపోలేదు. మధ్యప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కమల శీలాన్ని, యావత్ దళిత స్త్రీల శీలాన్ని తూలానాడుతూ నిస్సిగ్గుగా ప్రకటన చేసింది. ఈ ప్రకటన చూసి సభ్యసమాజం గర్హించింది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఇంచు మించు ఇలాంటి ప్రకటనలే ఇచ్చి తమ నిజతత్వాన్ని చాటుకున్నారు.

ఈ సంఘటన వెలుగులోకి తెచ్చింది ఐద్వా. ఐద్వా కార్యకర్తలు కమలను, ఆమె సోదరిని వెన్నంటి ఉండి వారికి నైతికంగా మద్దతునిచ్చారు.

ఈ సమయంలోనే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి తన రామ్-రోటీ యాత్రలో అదే జిల్లాలో పర్యటన చేశారు. ఆమె బాధితురాలు కమలను పరామర్శించలేదు. కనీసం మద్దతుగా పత్రికాప్రకటన చేయలేదు. కారణం... కమల కేసులోని ముద్దాయిలు కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే.

కమల కేసును ఐద్వా జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ మరియు ఎస్సీ/ఎస్టీ కమిషన్, ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్ళింది. కమల, ఆమె కుటుంబ సభ్యులకు రక్షణ కావాలని, ముద్దాయిలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కమలకు నష్టపరిహారం ఇవ్వాలని, ఆమెకు పునరావాసం కల్పించటం ద్వారా గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఆమెకు సహకరించాలని కోరారు.

వాయిస్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ సౌజన్యంతో

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (PACS)
దుమ్ముగూడెం మండలం, ఖమ్మం జిల్లా

శ్రీరామనవమి శుభాకాంక్షలతో...



యలమంచిలి రవికుమార్
అధ్యక్షులు

భైరెడ్డి జయవెంకటరమణ, ఉపాధ్యక్షులు

డైరెక్టర్స్

వి. కోటేశ్వరరావు　కె. లోకేష్ బాబు
బి. సంగీతరావు　బి. శ్రీరామమూర్తి
ఎం.డి. బెగ్　మద్దికూరి వెంకట్రావు
బోడా మల్లయ్య　ఎం. స్వరూపారాణి
కోర్సా రాంశెట్టి　పోయిలమ్మ
లక్కిరెడ్డి

ఉపాధిపై ఉక్కుపాదం

విశాఖజిల్లా సముద్రతీర గ్రామం గంగవరంలో మత్స్యకారులపై మార్చి 27న పోలీసులు కాల్పులు, దమనకాండ జరిపారు. తుపాకి కాల్పులో నూకరాజు ప్రాణాలు బలిగొన్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని, ఫిషింగ్ జెట్టి నిర్మించాలని, నిర్వాసితులకు పోర్టులో ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లతో మత్స్యకారులు గత సంవత్సరకాలంగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేసింది. సమస్య పరిష్కారానికి ఏ చర్యలు చేపట్టలేదు. స్థానిక ఎం.ఎల్.ఎ., జిల్లా మంత్రి మత్స్యకారులను చీల్చే కుట్ర పన్నారు.

26తేదీ అర్థరాత్రి గంగవరంలో 8 బెటాలియన్ పోలీసులను మోహరించింది. గ్రామాలలోకి రాక పోకలను అడ్డుకుంది. ప్రజలందరు తమ ఇళ్ళలోంచి బయటికి రాకుండా భయానక వాతావరణం సృష్టించింది. 27వ ఉదయం పోలీసులు ఏకపక్షంగా భాష్పవాయువు ప్రయోగించారు. హెచ్చరికలు లేకుండా నిరాయుధులైన ప్రజలపై పోలీసు కాల్పులకు పాల్పడ్డారు. పోలీసు కాల్పులలో ఆ గ్రామ మత్స్యకారుడు చోడపల్లి నూకరాజు మరణించాడు. నూకరాజు చేస్తున్నాడు. గర్భిణీ మహిళలను కూడా చిత్రహింసలు చేశారు. మహిళలతో సహా 65మంది తీవ్ర గాయాలకు గురయ్యారు. వీరికి కనీసవైద్య సదుపాయం కూడా కల్పించకుండా నిర్లక్ష్యం చేశారు.

మత్స్యకారుల పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు గాజువాక డివిజన్ అధ్యక్షులు జి.సుబ్బారావుగారిని పోలీసులు అర్థరాత్రి అరెస్టు చేశారు. డివిజన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబును పోలీసులు నిరాహారదీక్ష శిబిరం నుండి బయటకులాగి ముసుగుకప్పి లాఠీలతో చితకబాదారు. పోలీసుల లాఠీచార్జీతో ఆయన చేయి విరిగిపోయింది. అవసరమైన చికిత్స కూడా పోలీసులు చేయించలేదు.

సిపిఎం పార్టీ విశాఖజిల్లా కార్యదర్శి, సిహెచ్.నరసింగరావు ఇంటిని 26వ తేదీ రాత్రినుండి పోలీసులు దిగ్బంధనం చేశారు. 27వ తేదీ ఉదయం గంగవరం వెళ్ళటానికి ఇంటినుంచి బయటకు వచ్చిన ఆయన్ని పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు.

పోలీసుల ఘాతకంపై జుడీషియల్ విచారణ జరిపించాలని, కాల్పులకు కారణమైన వారిపై చర్య తీసుకోవాలని, ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి మత్స్యకారుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, చనిపోయిన మత్స్యకారుని కుటుంబానికి 10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని అసెంబ్లీలో సిపిఐ(ఎం), సిపిఐ, టిడిపి కోరినా ప్రభుత్వం స్పందించలేదు.

ఈ దమనకాండను విశాఖజిల్లా ప్రజలు పెద్దఎత్తున నిరసించారు. అనేక ప్రాంతాల్లో రాస్తారోకోలు, ప్రదర్శనలు స్వచ్ఛందంగా చేశారు. 28వ తేదీ వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన "విశాఖజిల్లా బంద్" జయప్రదమైంది. మారుమూల గిరిజన ప్రాంతాలతో సహా ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు.

***

ఈ సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ ఫిబ్రవరి 8 నుంచి గంగవరంలో మత్స్యకారులు రిలే నిరాహారదీక్షలు చేశారు. జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే టి.గురుమూర్తిరెడ్డిని కూడా పలుమార్లు కలిశారు. అఖిలపక్షంగా ఏర్పడి గత నెల 26న ప్రస్తుత జిల్లా కలెక్టర్ అనిల్‌కుమార్ సింఘాల్‌తో చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రిని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్,నర్సింగరావు, అఖిలపక్ష నాయకులు కలిసి సమస్యలను వివరించారు. సమస్య పరిష్కార బాధ్యతను జిల్లా మంత్రి కొణతాల రామకృష్ణకు అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ తరువాత మంత్రిఒక్కసారి కూడా గంగవరం ప్రాంతాన్ని సందర్శించలేదు. సమస్య పరిష్కారానికి చొరవ చూపలేదు.

మత్స్యకారుల బోట్లను బలవంతంగా తరలించేందుకు మార్చి 25న అధికారులు ప్రయత్నించారు. దీనిని మత్స్యకారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో ముగ్గురు మత్స్యకారులు తీవ్రంగాాయపడ్డారు. మార్చి 26న జిల్లాకలెక్టర్‌ను అఖిల పక్షనేతలు కలిశారు. ఆయన సానుకూలంగా స్పందించలేదు. పోర్టు నిర్మాణం పనులు అడ్డుకుంటామని అఖిలపక్షనేతలు ప్రకటించారు.

***

ప్రభుత్వ విధానాల వల్ల విశాఖ జిల్లాలో మత్స్యకారులకు నిలువ నీడ లేకుండా పోతోంది. భీమిలి నుంచి విశాఖనగరం వరకూ టూరిజం ప్రాజెక్టుల పేరుతో విశాఖపోర్టు దాటగానే గంగవరం పోర్టు పేరుతో, అటుపైన పూడిమడక సమీపంలో భాభా అటమిక్ రీసెర్చ్ సెంటర్ పేరుతో, మరికొంచెం దిగువకు వెళ్తే రేవు పోలవరం ప్రాంతంలో అల్టర్నేటివ్ నేషల్ బేస్ పేరుతో ఇలా విశాఖజిల్లాలో 10 తీరప్రాంత మండలాల్లోని మత్స్యకారులు సముద్రానికి దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతున్నది.

రైతుకు భూమితోనే భుక్తి గడుస్తుంది. గిరిజనుడికి

(తరువాయి 17వ పేజీ)

సెమినార్

ఎడిబి విధానాలను వ్యతిరేకించండి

కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సంయుక్త పిలుపు

మే 3 నుండి 7వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) వార్షిక సమావేశాలు జరుగనున్నాయి. ఈ అంశంపై మార్చి 20న హైదరాబాద్ ఎ.పి.ఎన్జీవో అసోసియేషన్ కార్యాలయంలో సెమినార్ జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల జెఎసి ఈ సెమినార్‌ను నిర్వహించింది.

ఆసియా అభివృద్ధి బ్యాంకు విధానాలపై ఆర్.సుధాభాస్కర్ (సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు), నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్‌పై పి.అజయ్‌కుమార్ (సిఐటియు రాష్ట్ర కార్యదర్శి), ఎడిబి-భారతదేశంపై ఎ.వి.నాగేశ్వరరావు (సిఐటియు రాష్ట్ర కార్యదర్శి) , ఎడిబి సామ్రాజ్యవాద దేశాల పట్టుపై పి.అరుణ (శ్రామిక మహిళా సమన్వయ కమిటీ) , ఎడిబి వివిధ దేశాల అనుభవాలపై ఆర్.ఎస్.మూర్తి (సిఐటియు ప్రచార కమిటీ), ఎడిబి పాలసీలు, ప్రాజెక్టులు (మిస్) గవర్నెన్స్‌పై టి.నరసింహం (ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి) పత్రాలను ప్రవేశపెట్టారు.

కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సుధాభాస్కర్, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరావు, ఎపి ఎన్జీవో అసోసియేషన్ ఛైర్మన్ బి.సుబ్బారావు, టిఎన్జీవో అసోసియేషన్ ఛైర్మన్ సుధాకర్, యుఎఫ్‌బిఇయు కన్వీనర్ బి.రాంబాబు, స్టేట్‌పబ్లిక్ సెక్టార్ కాన్ఫెడరేషన్ కార్యదర్శి పి.జనార్ధన్ రెడ్డి, సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ కాన్ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, యుటిఎఫ్ అధ్యక్షులు సుభాష్‌చంద్రబోస్‌లు పాల్గొన్నారు.

తీర్మానాలు :

- **ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు.**
- **ఏప్రిల్ 15న వరంగల్, విశాఖ,**
  ఏప్రిల్ 22న విజయవాడ, కర్నూలు,
  ఏప్రిల్ 29న తిరుపతిలలో ప్రాంతీయ సదస్సులు
- **మే 2న జిల్లా కేంద్రాలలో ఎడిబి దిష్టిబొమ్మల దగ్ధం.**
- **మే 5న హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శన.**

(16వ పేజీ నుండి)

అడవిలోనే ఆహారం దొరుకుతుంది. అలాగే మత్స్యకారుడి జీవనానికి సముద్రమే ఆధారం. రైతును భూమికి దూరం చేసినా గిరిజనుడిని అడవికి దూరం చేసినా... మత్స్యకారుడిని సముద్రానికి దూరం చేసినా.. వారు ఏ విధంగా బతుకుతారు. అధికారంలో ఎవరున్నా పాలకులను ప్రపంచబ్యాంకు ఆవహిస్తున్నది. పారిశ్రామిక అభివృద్ధి పేర గంగపుత్రులను నిరాశ్రయులను చేస్తున్నారు. గంగవరం మత్స్యకారుల విషయంలో ప్రభుత్వం సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తే సమస్య కాల్పుల వరకూ వచ్చి ఉండేది కాదు.

గంగవరం పోర్టు నిర్మాణానికి మత్స్యకారులు వ్యతిరేకం కాదు. కానీ ఇందువల్ల నిర్వాసితుల మవుతున్న తమను సముద్రానికి దూరం చేయరాదనీ, న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలనీ, ఉపాధికి హామీ ఇవ్వాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికే గంగవరం పోర్టు నిర్మాణంవల్ల నిర్వాసితులైన వారు జీవన్మరణ సమస్యను ఎదుర్కొంటున్నారు.

భవిష్యత్తులో మత్స్యకారులు సంఘటితమై ప్రతిఘటించకుండా వారిని భీతావహుల్ని చేయడానికి కావాలనే ప్రభుత్వం ఈ దాడి చేయించిందని విమర్శ వినవస్తున్నది. శాంతియుతంగా ధర్నా చేస్తుంటే ఆ శిబిరాన్ని ధ్వంసం చేయడం, కాల్పులు జరపడం, నాయకులను ముందురోజు రాత్రే గృహ నిర్బంధంలో ఉంచడం ఈ విమర్శలకు బలం చేకూర్చుతున్నది.

ఎ.అజయ్‌శర్మ, సిఐటియు, విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి

పిఎసిఎస్ ఉద్యోగుల 'ఛలో అసెంబ్లీ'

ఎడతెరిపి లేని ఉద్యమాలు చేసి పిఎసిఎస్ ఉద్యోగులు తమ ఉపాధిని కాపాడుకున్నారు. సంఘాల పునర్వ్యవస్థీకరణ తరువాత 8వేల ఉద్యోగులను తొలగిస్తామన్న ప్రభుత్వం వెనక్కి తగ్గింది. జి.ఓ.94 అమలు చేసి వేతనాలు లేకుండా చేసింది. కనీస వేతనాలయినా ఇవ్వాలని కోరుతూ మార్చి 7న 13జిల్లాల నుండి వచ్చిన ఉద్యోగులు హైదరాబాద్‌లో కదంతొక్కారు. అర్ధనగ్న ప్రదర్శన, బిక్షాటనలు చేసి ప్రభుత్వానికి తమ తీవ్ర నిరసన తెలిపారు. మార్చి 7న యూనియన్ ప్రతినిధివర్గం సిఐటియు రాష్ట్ర నాయకులయిన ఎంఎల్ఎ శ్రీ జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో సహకార శాఖామంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చింది. ఉద్యోగుల వేతనాల సమస్య తమ దృష్టిలో వుందనీ, మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో చర్చించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ హామీ అమలుకోసం ఆందోళనను కొనసాగించాలని సిఐటియు అనుబంధ యూనియన్ నిర్ణయించింది. గత సంవత్సర కాలంగా వేతన సమస్యను అసెంబ్లీలో ఒక్కసిపిఎం మాత్రమే లేవనెత్తటాన్ని ఉద్యోగులు గమనించారు. ఇతర పార్టీలు పట్టించుకోకపోవటాన్ని ప్రతినిధులు కూడా తమ సమస్యలపై స్పందించేలా వత్తిడి తేవాలని ఉద్యోగులు నిర్ణయించుకున్నారు.

*

లీగల్‌నోట్స్

ప్రమోషన్ వచ్చింది- ఉద్యోగం ఊడింది

యం. కనగసబేసన్ మంచి పనిమంతుడు. ఈ మాట చెప్పింది ఇతరులెవ్వరో కాదు. కనగసబేసన్ పనిచేస్తున్న హోటల్ అంబస్సదూర్ పల్లవ యాజమాన్యం అభిప్రాయమిది. అందుకే IV గ్రేడులో రూ.600/–నెల జీతంతో ఆఫీస్‌బాయ్‌గా పనిచేస్తున్న అతడిని గ్రేడ్ V లో సెక్యూరిటీగార్డుగా ప్రమోషన్ కల్పిస్తూ 1986 నవంబర్ 24న ఆఫీస్ ఆర్డర్ జారీచేసింది.

కానీ ఆ పనిలో చేరటం అతనికి ఇష్టంలేదని, ఆఫీస్‌బాయ్ గానే కొనసాగుతానని 1986 నవంబర్ 29న యాజమాన్యానికి లెటర్ ద్వారా విన్నవించుకున్నాడు. దీనికి కినుక వహించిన యజమాన్యం చార్జిషీట్ కం షోకాజ్ నోటీసును 1986 డిసెంబర్ 12న జారీచేసింది. ఆనాటి నుంచి అతనిని పనిలోకి తీసుకోలేదు. అందువలన ఈ పారిశ్రామిక వివాదం సెక్షన్ 10 సెక్షన్ 2–ఎతో కలిపి లేబర్ కోర్టుకు చేరింది. కేసును విచారించి 1994 నవంబర్ 24న ఆవార్డును ఇచ్చింది. అందులో కనగసబేసన్‌ను అతని సర్వీసు కొనసాగిస్తూ ఆఫీసుబాయ్‌గా పనిలోకి చేర్చుకొమ్మని, అతనిని పనినుండి తొలగించిన నాటినుండి పనిలో చేర్చుకునే నాటి వరకూ పూర్తి జీతం చెల్లించాలని యాజమాన్యాన్ని ఆదేశించింది.

దీనిపై యాజమాన్యం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. (W.P.No.6581 of 1995) రెండవ ప్రతివాదికి తన వాదనను వినిపించుకునే అవకాశం ఇవ్వనందున ఈ కేసును హైకోర్టు పునర్ విచారణ కోసం లేబర్ కోర్టుకు పంపింది. 2003 మార్చి 21న లేబర్ కోర్టు తీర్పు నిచ్చి తన పాత తీర్పునే తిరిగి చెప్పింది. దీనిపై యాజమాన్యం తిరిగి హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. అతన్ని ఉద్యోగం నుంచి తొలగించ లేదనీ, స్వయంగా తనే పని వదులు కొన్నాడనీ, అందువలన పారిశ్రామిక వివాదం లేదనీ వాదించింది.

మేనేజ్‌మెంట్ చర్య సహేతుకం కాదని చట్ట వ్యతిరేకమైన, కక్షపూరితమైన ఏకపక్ష చర్య అని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ఉద్యోగి స్వయంగా తనే ఉద్యోగం వదులు కొన్నాడనటం వాస్తవం కాదని, వ్రాతపూర్వకంగా లేనప్పటికీ యాజమాన్యమే అతన్ని పనినుంచి తొలగించిందని హైకోర్టు తెలిపింది. ప్రమోషన్ అంగీకరించాలని వత్తిడి చేసే అధికారం యాజమాన్యానికి లేదనీ, ఉద్యోగికి ఇష్టం లేకపోతే పదోన్నతిని నిరాకరించ వచ్చని కోర్టు తెలిపింది. తొలగించిన కాలం నుండి తీర్పు నిచ్చిన కాలం వరకూ పూర్తి జీతాన్ని సంవత్సరానికి 10 శాతం వడ్డీతో సహా చెల్లించాలని హై కోర్టు బెంచ్ తీర్పు నిచ్చింది.

ఈ వివాదం వల్ల కనగనబేసన్ తన విలువైన జీవితకాలంలో 18 సంవత్సరాలు గతించి పోయింది. కేసులలో ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల పాలైనాడు. దీనంతటికీ కారణం అతను బుద్ధిమంతుడని భావించి ప్రమోషన్ ఇస్తే వద్దనటం. ప్రమోషన్ నిరాకరించే హక్కు చట్ట ప్రకారంగానే ఉంది.

మద్రాస్ హైకోర్టు W.A.No.3540/2400& W.A.MP.No.9/2005, dated March 14th, 2005. LLJ/November 2005 P.282

శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)

జగన్నాథపురం, పాల్వంచ మండలం, ఖమ్మం జిల్లా

ఖమ్మంజిల్లాలోని ప్రముఖ ఆలయాలలో పెద్దమ్మగుడి ఒకటి. పాల్వంచ నుండి భద్రాచలానికి వెళ్లేదారిలో పాల్వంచకు 5కి.మీ దూరంలో ఉంది. ఈ గుడి నిత్యం భక్తులతో సందడిగా కనిపిస్తుంది. ఈస్థలం మైదాన అటవీ ప్రాంతాల సంగమంగా విలసిల్లుతున్నది.

ఒకప్పుడు ఇదంతా దట్టమైన అటవీప్రాంతం. ఈ అడవిలో ఒక పెద్దపులి సంచరిస్తూ ఉండేది. అది ప్రతిరోజు ఈ ప్రదేశంలో ఉండే చింతచెట్టు క్రింద పడుకుంటూ ఉండేది. ప్రకృతి శక్తులను చూడగానే దైవీ భావంతో ఆరాధించటం మానవులకు ఆది నుండి వస్తున్న ఆచారము అదే విధంగా అమ్మవారి వాహనమైన ఆ పులిని చూస్తూ వచ్చిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని ప్రతిష్ఠించి ఆరాధించడం ప్రారంభించారు. పంట చేతికి రాగానే ఆదివారం అందరూ కలిసి అమ్మవారికి నైవేద్యం పెట్టడం ప్రారంభించారు. క్షుద్రదేవతగా పూజిస్తూ ఉండేవారు.

అడవులనుండే మానవ నాగరికత విలసనం జరిగినట్లు అడవిలో వెలసిన ఈ విగ్రహానికి క్రమంగా పూజాధికాలు వృద్ధి చెందడం ప్రారంభమైంది. 1977వ సం. తర్వాత ఈ ప్రాంతం బాగా ప్రాచుర్యంలోనికి రావడంతో పెద్దమ్మగుడికి బహుళ ప్రాచుర్యం లభించింది. 1988వ సం.నుండి నిత్య పూజా పురస్కారాలు మొదలైనవి. శ్రీ కనకదుర్గమ్మ అవతారమైన ఇక్కడి దేవతను 'పెద్దమ్మ'గా భక్తులు కొలుస్తారు. గురువారం, ఆదివారాలు భక్తులు వేలసంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకొని వెళ్తారు. ఆరెండు రోజులలో సహస్రనామార్చన, లలిత సహస్రనామార్చనలతో విశేష పూజలు జరుగుతాయి. కోరిన కోరికలను పెద్దమ్మ తీరుస్తుందని మొక్కులు తీర్చుకుంటూ ఉంటారు. సంతానం లేని వారికి సంతాన ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. అమ్మవారి సన్నిధిలో అన్నప్రాసన మరియు వివాహాది శుభకార్యాలు జరుపుకుంటుంటారు.

ప్రతి సంవత్సరం ఉగాది నుండి శ్రీరామనవమి వరకు శ్రీదేవి వసంత నవరాత్రి మహోత్సవములు మరియు దసరా సందర్భంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ ఉత్సవములలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకుంటుంటారు.

శ్రీ అమ్మవారి దేవస్థానము శాశ్వత పూజకైంకర్యాలు జరుగును.

1. నిత్యగోత్ర నామార్చన రూ.1516
2. ప్రతి శుక్రవారం సమస్ర నామార్చనరూ. 1116/-
3. ప్రతి శుక్రవారం కుంకుమార్చన రూ. 516/-
4. శాశ్వత షేరు పూజ (సంవత్సరంలో ఒకరోజు)రూ. 316/-

ఎ.వి. రామారావు, కార్యనిర్వాహణాధికారి

సామాజిక న్యాయం

అసలు ప్రమాదాన్ని విస్మరించవద్దు

(ఏప్రిల్ 5న బాబూ జగజీవన్‌రాం జయంతి, ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఈ వ్యాసం)

"ముఖ ద్వారం గుండా మాత్రం చీమలు దూరనియ్యం.. దొడ్డిదారిన ఏనుగులు దూరిన ఫర్వాలేద"న్నట్లుంది వర్గీకరణ వ్యతిరేక, అనుకూల దళిత నాయకుల హడావుడి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో 'సంస్కరణ'ల పేరిట మాల మాదిగల తేడా లేకుండా దళితుల జీవితాలను రోజురోజుకి దిగజారుస్తున్నాయి. అధికారానికి కొత్త వ్యక్తులు, కొత్త పార్టీలు వచ్చినా విధానాలేమి మారడం లేదు. దళితులంతా ఐక్యంగా పోరాడాల్సిన సమయంలో వర్గీకరణ పేరిట దళితుల్లో చీలికలు పెరుగుతున్నవి. గత పది సంవత్సరాలుగా రగులుతున్న రగడ అగ్రకుల సంపన్న వర్గాలకు అమితానందాన్నిస్తున్నది. దురదృష్టకరమైన చిన్న విబేధాలను భూతద్దాంలో చూస్తూ జీవితాలకే ఉచ్చు బిగిస్తున్న సంస్కరణల విధానాలక్యెతిరేక పోరాటాన్ని విస్మరిస్తున్నారు. ఏప్రిల్‌లో జరిగిన జగ్‌జీవన్‌రాం, అంబేడ్కర్‌ల జయంతిల సందర్భంగానైనా దళితుల ఐక్యతకై తీవ్రంగా ఆలోచిస్తారని ఆశిద్దాం.

సంస్కరణల ఫలితంగా ప్రభుత్వరంగం నిర్వీర్యమవుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు కుదించబడుతున్నవి. అనేక రకాల బ్యాక్‌లాగ్ పోస్టులు నింపకుండానే అదృశ్యమవుతున్నాయి. ప్రభుత్వరంగంస్థానే ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణలు జోరందుకున్నాయి. ఉన్న సంక్షేమ పథకాలనే తీసివేస్తున్నారు. పెరిగిన జనాభా ననుసరించి రిజర్వేషన్ శాతం పెంచమనే డిమాండు ఇంకా ప్రభుత్వాలు పరిశీలించడం లేదు. వృత్తి విద్య, అన్‌అయిడెడ్ కాలేజీలలో వున్న రిజర్వేషన్లే తీసివేస్తున్నారు. నామమాత్రంగా దళితుల కొరకు కేటాయించిన నిధులు దారి మళ్ళీస్తున్నారు. దళితుల పురోగతి, దళితవాడల అభివృద్ధి కొరకు నిర్దేశించిన స్పెషల్ కాంపొనెంటు ప్లాను కాగితాలకే పరిమితమవుతుంది. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లు వర్తించాలని చేస్తున్న డిమాండ్‌కు ప్రతిస్పందనే కరువయింది.

ప్రైవేటురంగం విస్తరించినా దళితులు ఆందోళనపడాల్సిన అవసరం లేదని పాలకులు చెప్తున్నారు. ప్రైవేటురంగం ద్వారా మరిన్ని ఉద్యోగాలు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ప్రైవేటు రంగం పెరుగుతున్న, ఉపాధి పెరగడం లేదని అనేక అధికార గణాంకాలే తెలుపుతున్నాయి. ఇక ప్రైవేటు రంగంలో స్వల్పమైన వేతనాలిస్తున్నారు. మోయలేనంత పని భారం వేస్తున్నారు. శాశ్వత ప్రాతిపదికపై ఉద్యోగాలుండవు. ఉద్యోగభద్రత వుండదు. దళితులకు ప్రైవేటురంగ పరిశ్రమల్లోగాని, సంస్థల్లోగాని ఉన్నత ఉద్యోగాలు అసాధ్యం. అగ్రకుల సంపన్నవర్గాలకు చెందిన బంధు, మిత్రులే ఉన్నత పదవులు నిర్వహిస్తున్నా ఇక ప్రైవేటురంగంలో దళితులకు మిగిలేది స్వీపర్, వాచ్‌మెన్, అటెండర్ లేదా పారిశుధ్యం పనులే.

దళితుల భవిష్యత్తు అంధకారంగా మారింది. ఆందోళన కరంగా తయారయింది. వీటికి వ్యతిరేకంగా పెద్దయెత్తున ఉద్యమించాల్సింది పోయి, ఒక్క వర్గీకరణ సమస్య చుట్టే తిరుగుతున్నారు. అనుకూలంగా వేలమందిని కొందరు సమీకరిస్తే, వ్యతిరేకిస్తూ వేలాది మందిని మరికొందరు సమీకరిస్తున్నారు. దళితుల మధ్య శాశ్వత విభేధాలు సృష్టిస్తున్నారు. దళితుల అసలు సమస్యలు, ప్రధాన సమస్యలపై దృష్టి సారించకపోవడం శోచనీయం.

ఎస్‌ఆర్ శంకరన్‌గారు మాటలను ఈ సందర్భంగా గమనించడం అవసరం.

"మాదిగలు తమకంటే కొన్ని అడుగులు వెనుకబడి వున్నారని, వారికి ప్రత్యేక మద్దతు అవసరమని, ఆ తోడ్పాటుకు అర్హులేనని మాలవర్గం వారు, మాదిగలు కూడా తాము అభివృద్ధిలో వెనుకబడి వుంటే అందుకు మాలలు బాధ్యులు కారని అర్థం చేసుకోవాలి. ఇరువర్గాల వారు తమ విరోధం వల్ల, తమ కఠిన వైఖరి, పౌరుషాల వలన మన షెడ్యూల్డు కులాల వారందరికి శాశ్వత నష్టం జరుగుతుందని గ్రహించాలి..." అంటూ శంకరన్ చెప్పిన అభిప్రాయం ఎంతో విలువైనవి.

అసలు సమస్యలు వదిలి అల్ప సమస్యల చుట్టూ తిరుగుతున్న నేటి స్థితిలో, జాతి అభివృద్ధికుపయోగపడుతామనుకున్న చదువుకున్న దళిత ఉద్యోగుల గురించి ఆనాడే అంబేడ్కర్ ఏమన్నాడో ఈ సందర్భంగా పరిశీలించడం చాలా అవసరం.

డాక్టర్ అంబేడ్కర్ జీవితంలోనే 18-3-1956న ఆగ్రాలో జరిగిన బహిరంగసభలో ఆయన ఆవేదనతో మాట్లాడిన అంశాలు గమనించాలి.

"మన జాతిలో కొంత మేరకైనా విద్యాభివృద్ధి జరిగింది. అ విద్యవల్ల కొంత మందైనా ఉన్నతస్థానాలకు చేరారు. కాని ఈ చదువుకున్న వాళ్ళు నన్ను వంచించారు. ఉన్నత విద్య పొందిన వారంతా, నా జాతికి సేవ చేస్తారని ఆశించాను. మర్రి చెట్టువలె ఊడలుబారి అందరికి నీడనిస్తారనుకున్నాను. కాని తాటిచెట్టు వలె ఏమాత్రం నీడనివ్వని వారుగా తయారవుతున్నారు. చదువుకున్న యువకులు, ఉద్యోగులు నుంచి ఆ ఊళ్ళోని జాతి కుల ప్రజలంతా ఎంతో ఆశిస్తారు. అందువల్ల విద్యావంతుడైన ఒక సామాజిక కార్యకర్త వాళ్ళకు వెన్నుదన్నుగా వుంటాడని నిరూపించుకోవాలి."

– జి.రాములు

మాక్సిం గోర్కి - "మూక"

జగత్ ప్రసిద్ధి గాంచిన కార్మికవర్గ మేధావి. మహత్తర రచయిత మాక్సింగోర్కి. రష్యన్ సమాజంలో అట్టడుగున పడున్న నిరుపేద వర్గంలో జన్మించిన గోర్కి ఆ వర్గానికే అంకితమైన మేధావి. గోర్కి సాహిత్యం దేశం కాలం హద్దులకు పరిమితమైనది కాదు. విశ్వవ్యాప్తమైనది. సర్వకాలీనమైనది. జీవితం కప్పిన చీకటిలో దారి తప్పి చతికిలపడిన వారికి దారి చూపెట్టి, వారిని నిలబెట్టి, వెన్నుతట్టి ముందుకు, మున్ముందుకు నడిపిస్తుంది గోర్కి సాహిత్యం. ప్రపంచ సాహిత్యం వున్నంతకాలం గోర్కి ప్రజల మనస్సులలో బ్రతికే వుంటాడు.

నగర ప్రజల జీవన విధానంపై గోర్కి వ్రాసిన కథలలో ఒకటి "మూక". మార్చినెలలో గోర్కి జయంతి సందర్భంగా 'మూక' కథను సంక్షిప్తంగా ప్రచురిస్తూ ఆయనను స్మరించుకుంటున్నది కార్మికలోకం.

కథ గురించి- నిర్మాణబద్ధం కాని మనుషుల కలయిక మూక. చిన్న ప్రతిఘటననైనా ఎదుర్కొలేక 'మూక' ఏ విధంగా చెల్లాచెదురయ్యేది వివరిస్తూ పరోక్షంగా నిర్మాణావశ్యకతను నొక్కి చెప్పే కథ. ....ని చక్కగా చిత్రించిన కథ.

వారంలో ఆరురోజుల పని సాధారణమైనది. యాంత్రికమైనది. ఉదయం మామూలు వేళకు నిద్రలేస్తారు. ఫ్యాక్టరీలకు, ఆఫీసులకు, వర్క్‌షాపులకు వెళ్తారు. అలవాటు ప్రకారం పని చేస్తారు. వస్తువులమ్ముతారు. మట్టి తవ్వుతారు. కొయ్య చెక్కుతారు. రాళ్ళు పగులకొడ్తారు. పగలంతా శ్రమించి పని చేస్తారు. అలసిపోయి ఇళ్ళు చేర్తారు. అవసరాలు పని నేర్పాయి. అయినా అవసరాలు తీరడం లేదు. సర్దుబాటుకు అలవాటు పడ్డారు. సాధించుకోవటానికి మార్గాలున్నాయని తెలియదు. కొద్దిగా ఆలోచిస్తారు. నిర్దిష్టమైన ఆలోచనా విధానం లేదు. వారి కొద్ది ఆలోచన సర్దుబాటుకే వినియోగిస్తారు. ఈరోజు ఆదివారం విశ్రాంతిదినం. జీవితంలో ఏదో వెలితి. కొత్త కోసం తహతహ. స్పష్టమైన అవగాహనలేదు. భావాలను మాటలలో వ్యక్తీకరించలేరు.

ఒంటరితనం భరించలేరు. కలసి తిరుగుతారు. వీధి మలుపున నలుగురు కూడుతారు. అందరికివున్న సామాన్యమైన ఆలోచన, బాధాకరమైన వెలితి వారిని దగ్గరకు చేరుస్తాయి. ఇనుపరజనను అయస్కాంతం చేర్చినట్టు. ఎవరైనా ఒకరు అందరికంటే భిన్నంగా డ్రెస్ వేసుకుంటే, వేగంగా నడుస్తుంటే మూక తన చూపుల నటుగా తిప్పుతుంది. అందరిలాగ అతను ఎందుకు డ్రెస్ చేసుకోలేదు? ఏదో అనుమానం. అందరూ నెమ్మదిగా నడుస్తుంటే అతడెందుకంత హడావుడిగా వెళుతున్నాడు? ఏదో వుంది. మాట్లాడుకుంటూ పెద్దగా నవ్వుకుంటూ పోతున్న ఇద్దరు యువకులపై మూక దృష్టి పడుతుంది. చేయటానికి పనిలేని రోజు ఏమి చూసి నవ్వుతున్నట్లు? మూక అనే జంతుకు నవ్వు కంపరం పుట్టిస్తుంది.

అదీగో ఆ సొగసైన కారులో పోతున్న నాజూకుగానున్న వ్యక్తి అందరికి తెలుసు. అతడొక ప్రముఖ పారిశ్రామిక వేత్త. మూక అతడివైపు ఆసక్తికరంగా చూస్తుంది. పసితనం నుండి తమను మచ్చిక చేసుకున్న యజమానివైపు ముసలి తోడేళ్ళు చూసే చూపది.

మూక యజమానినర్థం చేసు కుంటుంది. అతడు అధికారి. గొప్పవాడు. వేలకొలది సామాన్యులు పని చేస్తారు. అతడి సుఖజీవనం కొరకు అతడా విధంగా వుండటమవసరమనుకుంటుంది. మూకకు పని కల్పిస్తాడు కాబట్టి. ఇటు పక్కన నెరసిన జుట్టూ, పీక్కుపోయిన ముఖం- నిశితమైన చూపులు అతడు కూడా వాళ్ళందరికి తెలిసిన వ్యక్తే. ఫ్యాక్టరీలు, పొలాలు అన్ని ప్రజాపరం కావాలంటాడు. అతడు పిచ్చివాడని, అతడి ఆలోచనా విధానం పిచ్చితనమని పేపర్లు వ్రాస్తుంటాయి. మూక అతడిని ఆసక్తిగా భయంగా చూస్తుంది. మనస్సులో అస్పష్టంగా మెదిలే భావాలను ఆలోచనలుగా మార్చలేదు. దాని హృదయం గుడ్డిది.

జనం, కార్లు, బస్సులు వెళ్తుంటాయి. షోకేసులో పెట్టబడిన చౌకబారు వస్తువుల నిగనిగలు ఆకర్షిస్తాయి. ఉపయోగం లేకపోయినా కొనాలనే ఆకాంక్షను కలిగిస్తాయి. మూక

ఆసక్తికి లోనవుతుంది. మూక జీవితంలో ఒంటరి ననుకుంటుంది. అందమైన ఖరీదైన బట్టలు కట్టుకున్నవారు తనను వెలి వేశారనుకుంటుంది. నున్నటి మెడలు, నాజూకుగా తెల్లగా సుకుమారంగా నున్న చేతులు, నున్నటి నిగనిగలాడుతున్న గుండ్రటి ముఖాన్ని చూస్తుంది. తన వంక చూసుకుంటుంది. లోలోపల అసూయ కదలిక పసికదుతుంది. అందంగా ఆకర్షణీయంగా వున్న స్త్రీలు ఖరీదైన కార్లలో పోతుంటారు. మూక వారిని నిశితంగా చూస్తూ ఇళ్ళ వద్దనున్న వారి ఆడాళ్ళతో పోల్చుకుంటుంది. బయటపడ్డ ఎముకలు, పీక్కుపోయిన ముఖాలు, రోగాలూ, మూలుగులు, పొట్లాటలూ, కొట్లాటలు. మూక దృష్టి నాజుకైన స్త్రీ జారుతున్న పైటపైనో, తొలగుతున్న చీరపైనో పడుతుంది. తనకు కలిగిన భావాలను దాచుకోకుండా అతి మొరటు మాటల్లో వ్యక్తం చేస్తుంది. మూక విలాసంగా కార్లలో పోయేవారి పిల్లలను ఊహిస్తుంది. అందంగా అలంకరించు కున్న, మంచి బట్టలు కలిగిన ఆరోగ్యవంతమైన పిల్లలు చక్కగా నునుపుగా నున్న కాళ్ళు, గులాబీ రెక్కల్లాంటి ఎర్రని బుగ్గలు- ఆనందంతో వెలిగే కళ్ళు వాళ్ళవి. మూక పిల్లలు జబ్బు పడి పీక్కుపోయిన ముఖాలు, కాంతిలేని గాజుకళ్ళు, వంకరలు తిరిగిన కాళ్ళు. ఈ పోలికలు మూక చీకటి గుండెలో అసూయ బీజాలు నాటుతాయి. అసహనానికి అసూయ తోడవుతుంది. అసూయ అనే సారవంతమైన నేలలో శత్రుత్వపు పూలు బాగా వికసిస్తాయి.

అన్ని చోట్లకు విస్తరించిన బలమైన శతృవు వున్నాడనే భావం మూకకు కలుగుతుంది. అతడు దగ్గర వున్నట్లుంటుంది. కాని స్పష్టంగా కనిపించడు. అతడు రుచికరమైన ఆహార పదార్థాలను, అందమైన స్త్రీలను, గులాబీ ల్లాంటి ఎర్ర బుగ్గల పిల్లలను, కార్లను, అందమైన వస్త్రాలను తనకిష్టమైన వారికి ఇస్తుంటాడు. మూకకు మాత్రం ఇవ్వడు. అతడికి మూకంటే విసుగు, కోపం అసహ్యం. అతడు మూకవైపు చూడడు.

మూక స్పష్టంగా తన ఒంటరి తనాన్ని గుర్తిస్తుంది. మోసం గుర్తిస్తుంది. సహనానికి కట్టలు తెగిపోతున్నాయి. భారాలు పేట్రేగిపోతున్నాయి. మార్పు- కొత్త దాని దృష్టి పథంలో పడుతోంది. మూక అసహనాన్ని రెచ్చగొట్టటానికి ఏ ప్రత్యేకమైన సంఘటనలు లేకుండా మూక అసహనం, తుకతుక, కసి వెళ్ళ గక్కటానికి ఏదో సాకుగావాలి. మూకకు దేన్నో ధ్వంసం చేయాలని వుంది. భయోత్పాతం సృష్టించాలని వుంది. మూక చుట్టూ కలియ చూస్తుంది. బజారు జీవితం మూకను అతిక్రమించి పోతుంది. మూక దృష్టి ఎదురుగా వున్న ఎర్రటోపీ చేతిలోని లాఠీపై పడుతుంది. లాఠీవైపు క్రీగంట చూపులు. ఎర్రటోపీ చేతిలో వున్న లాఠీలో రాక్షస శక్తి వుంది. మూక తన ఒంటరి తనాన్ని గుర్తిస్తుంది. అంతరాల్లో ఎక్కడో కదలాడుతున్న భయం నొక్కేస్తుంది.

ఎక్కడినుండో తూలుతూ వస్తున్న త్రాగుబోతు మూతపడిపోతున్న కళ్ళను ప్రయత్న పూర్వకంగా తెరుస్తున్నాడు. అన్ని వైపుల నుండి దూసుకువస్తున్న కార్లు, ఆటోలు, పొడవైన దారానికి కూర్చిన పూసల పేరుల్లాగా తొలగమని కోపంగా హెచ్చరిస్తున్న హారన్ల మోత. వెనుక నుండి దూసుకువస్తున్న కారు అతడ్ని గుద్దింది. కొట్టుకుంటున్న కాళ్ళు చేతులు, నోటినుండి కారుతున్న రక్తం, కారులో నున్న స్త్రీలు భయంతో వేసిన కేకలు, శాబ్దాలన్నింటిని మ్రింగి వేసిన మూక అరుపులు. ఏదో భయంకరమైన శక్తి మూక నావహించింది. గర్జిస్తూ సాగర తరంగంలా లేచింది. మూక కారును ఢీకొంది. గాజు తలుపులను ధ్వంసం చేసింది. మూకకు తన శక్తేదో తెలిసినట్లుంది. పనిలేని మూక కేదో పని దొరికింది. కళ్ళు ఆకలితో ఆశగా చూస్తున్నాయి. మూక ఎవరినో పట్టుకుంది. చీల్చిచెండాడుతుంది. కసి తీర్చుకుంటుంది. "పట్టుకోండి తన్నండి" అనీ మాటలు వచ్చాయి. 'పట్టుకోండి' మూక అస్పష్టమైన కోరికలన్నింటినీ కలిపే శక్తుంది ఆమాటకు.

నున్నటి గడ్డం, రాగిచెంబు ముఖం, ఎర్రటోపి మూక కెదురుగా నిలుచుంది. ఎత్తిన లాఠీతో మూకతల సందులు గొందులు చూస్తుంది. రాగిచెంబు నిశ్చలంగా నిలబడ్డది ఎత్తిన లాఠీతో. లాఠీబలం వ్యక్తిది కాదు. వ్యవస్థది. లాఠీ గాలిలోకి లేచింది. మూక శరీరం వంకర్లు తిరిగి సందుల్లోకి దూరుతుంది. మరి పది లాఠీలొచ్చాయి. మూక బలహీనపడింది. అలసిపోయిన అణచబడ్డ జనం సందు గొందుల్లోకి తెగిపోయిన దండలోని పూసల్లా ప్రాకుతున్నారు. తుకతుకలాడుతూ నిశ్శబ్దంలోనికి. కళ్ళులేని కబోదులు. పగిలిన గాజుపెంకులు.

– ఎం.క్రిష్ణారావు

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో..

ESTD : 1997 Cell : 9848586548

PSRM DEGREE COLLEGE

(Affiliated to Kakatiya University)
Ambedkar Centre,
Bhadrachalam , Khammam Dist.

[redacted]

B.Sc. (MPC), B.Sc. (MPC) B.Sc. (BZC)
B.Com (CA), B.Com (Gen.) B.A. (HPP),
B.A. (Maths)
Pro : B.Sc. (Bio.-Che., Bio-Tech, Chel,
B.Sc. (MSCS) - B.A. (Computers)

SC., ST విద్యార్థులకు
ఉచిత విద్యాబోధన
మరియు ఉచిత వసతి

పోరాటంతో కూలిరేట్లు పెంపు!

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, ఉప్పులూరు ఎస్‌డబ్ల్యుసి ఇన్వెస్టర్ గోడౌన్‌లోని ముఠా కార్మికులు పోరాడి కూలీరేట్ల ఒప్పందం సాధించారు.

కేంద్రప్రభుత్వం గ్రామీణ భండార్ యోజన పథకం క్రింద ప్రైవేట్ గోడౌన్స్‌ను ప్రోత్సహించింది. కృష్ణాజిల్లా కంకిపాడు మండలం, ఉప్పులూరులో భావనసాయి అసోసియేట్స్ యాజమాన్యం 4 సంవత్సరాల క్రితం 90వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల రైల్వే సైడింగ్ గోడౌన్స్ నిర్మించింది. దానిలో 150మంది ముఠా కార్మికులు రెండున్నర సంవత్సరాలుగా పని చేస్తున్నారు. రాష్ట్రంలో రైల్వే సైడింగ్ గల గోదాములన్నింటికన్నా ఈ కార్మికులకు అతి తక్కువ రేట్లు చెల్లిస్తున్నది. ఎస్‌డబ్ల్యుసి (స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్) ఎగుమతి, దిగుమతి, స్టాకింగ్‌లకు యాజమాన్యానికి రూ.4.11పైసలు చెల్లిస్తున్నది. వారు కార్మికులకు మాత్రం రూ.1.40 పైసలే చెల్లిస్తున్నారు. అనేక గోడౌన్లలో అనేక పని వరుసలకు కూలీ చెల్లిస్తున్నా ఇక్కడ చెల్లించటం లేదు. సాంప్రదాయ హక్కైన లారీ మామూలు కూడా యాజమాన్యమే వసూలు చేసుకుంటున్నది.

సంవత్సరంన్నర క్రితం ముఠా కార్మికులు సిఐటియు నాయకత్వాన యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. కూలీరేట్లు పెంచాలని కోర్కెలపత్రం ఇచ్చారు. సంవత్సరకాలంగా యాజమాన్యం రేట్లు పెంచలేదు. జాయింట్ కలెక్టర్, లేబర్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. యాజమాన్యం ఏకపక్షంగా ఫిబ్రవరి 18న పనికి 5పైసలు చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. అందుకు అంగీకరించి సంతకాలు చేయాలని అర్థరాత్రి వరకూ కార్మికులను నిర్బంధించింది. సిఐటియు జోక్యం చేసుకొని కార్మికులను విడిపించింది. ఫిబ్రవరి 19న పనిలోకి వెళ్ళేందుకు యత్నించగా తాను చెప్పిన కూలిరేటుకు అంగీకరిస్తేనే పనిలోకి రావాలని యాజమాన్యం షరతుపెట్టింది. కార్మికులు అందుకు అంగీకరించలేదు. దానితో ఆందోళన ప్రారంభమైంది.

కార్మికులు నెలరోజులపాటు వివిధ రూపాల్లో ఆందోళన పోరాటం చేశారు. పోటీ కార్మికులను కార్మికులు అడ్డుకున్నారు. దీక్షగా పోటీ కార్మికులు రాకుండా రాత్రి, పగలు కాపలా కాశారు. అక్కడే వుండి వంటలు చేసుకుతిన్నారు. పోలీసులు యాజమాన్య అనుకూల వైఖరితో 25మంది ముఠా కార్మికులపైన వారికి మద్దతుగా వచ్చిన సిఐటియు, రైతుసంఘం నాయకులపైన మొత్తం 30మందిపై బైండోవర్ కేసులు పెట్టారు. దొంగచాటుగా పోటీ కార్మికులతో పని చేయించారు. ఉప్పులూరు గోదాముల కార్మికుల పోరాటాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లాలోని మంత్రులు, ఎంఎల్‌ఎల దృష్టికి యూనియన్ తీసుకువెళ్ళింది. ఉప్పులూరులో 1 బహిరంగసభ, మూడుసార్లు ప్రదర్శనలు జరిగాయి.

ముఠా కార్మికుల పోరాటానికి సంఘీభావంగా సిఐటియు 17 మండల కేంద్రాల్లో ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించింది. అధికార్లకు టెలిగ్రామ్‌లు ఇప్పించారు. సంఘీభావ నిధికి పిలుపునివ్వగా సుమారు 10వేల రూపాయల ఆర్థిక సహాయం, 25బస్తాల బియ్యం, పప్పులు, కూరగాయాలు మొదలగు వస్తువులు జిల్లాలోని ముఠా కార్మికులు, ఉద్యోగులు అందజేశారు. చివరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ద్వారా సమావేశం వేశారు. అన్ని వైపుల నుండి ఒత్తిడి తేవటంతో యాజమాన్యం యూనియన్‌తో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నాయకుల సమక్షంలో చర్చలకు వచ్చింది. దిగుమతి, ఎగుమతి, స్టాకింగ్‌లకు 25పైసలు, వ్యాగన్ లోడింగ్‌కు 20పైసలు, పట్టాలు కప్పేందుకు రూ.10.00 పెంచింది. కాటా కూలి ఇచ్చేందుకు, గుర్తింపుకార్డులు, మంచినీటి సౌకర్యం, లేబర్‌షెడ్, పిఎఫ్ సౌకర్యాలు కల్పించేందుకు అంగీకరిస్తూ ఒప్పందం చేసింది. 30రోజులు ముఠా కార్మికుల పోరాటం జిల్లాలోని ఉద్యోగ, కార్మికులపై మంచి ప్రభావం పడింది. సిఐటియు అన్ని వైపుల నుంచి యాజమాన్యంపై వత్తిడి తెచ్చింది. ఉద్యోగ, కార్మికుల మద్దతు కూడగట్టింది. మంత్రులు, ఎంఎల్‌ఎలు, అధికారుల సహకారం కూడగట్టింది. ముఠా కార్మికులు దీక్షగా చేసిన పోరాటానికి పై అంశాలు తోడై వారి పోరాటం జయప్రదమయింది. కూలిరేట్లు పెంపుదల ఒప్పందం సాధించుకున్నారు.

– డి.వి.క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి,
కృష్ణాజిల్లా సిఐటియు

డిసిఎంఎస్ తరపున శ్రీరామ నవమికి వచ్చే
భక్తులకు స్వాగతం - సుస్వాగతం
జిల్లా కేంద్ర మార్కెటింగ్
సొసైటీ (డి.సి.ఎం.ఎస్.)
ఖమ్మం జిల్లా

శ్రీకురిచేటి రామచంద్రమూర్తి (రాము)
చైర్మన్

❑ అధ్యయనం

ఎడిబి-తస్మాత్ జాగ్రత్త!

మే 3-6తేదీల్లో ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) సమావేశాలకు హైదరాబాద్ వేదిక కానుంది. ఆసియా దేశాలకు అప్పులిచ్చి ప్రైవేటీకరణ విధానాలు అమలు చేసేలా ఎడిబి వత్తిడి తెస్తున్నది. ఇటువంటి ఎడిబి సమావేశాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని కార్మికులు, ఉద్యోగులు పెద్దయెత్తున నిరసనోద్యమం చేయటానికి సిద్ధమవుతున్నారు.

ప్రపంచబ్యాంకు - ఎడిబి దొందూ దొందే

ప్రపంచబ్యాంకు- ఎడిబిలు తోడు దొంగలు. రాష్ట్రాలు, ప్రాంతాల్ని పంచుకొని అవి తమ విధానాలను విడివిడిగానూ, జాయింటు గానూ అమలు చేస్తాయి. మన రాష్ట్రంలోని అన్ని రంగాల్లో ప్రపంచ బ్యాంకు సంస్కరణలు అమలు చేసిన టిడిపి ప్రభుత్వం ఎన్నికల్లో మట్టిగర్చింది. ఈ అనుభవం నుండి గుణపాఠాన్ని తీసుకోని వై.ఎస్. ప్రభుత్వం కూడా ప్రపంచబ్యాంకు విష కౌగిలిలోకి పోతున్నది.

ప్రపంచబ్యాంకు మోడల్‌లోనే మధ్యప్రదేశ్, రాజస్తాన్, కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఎడిబి సంస్కరణలు ప్రతికూల ఫలితాలనిచ్చాయి. రాష్ట్ర విద్యుత్ ఉద్యమానికి అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న వై.ఎస్. మద్దతిచ్చిన హయాంలోనే అదే పార్టీకి చెందిన దిగ్విజయ్ సింగ్ మధ్యప్రదేశ్ విద్యుత్‌రంగంలో ఎడిబి సంస్కరణలు అమలు చేసి అధికారం కోల్పోయారు. కొత్తగా అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం అదే ఎడిబి సంస్కరణలు కొనసాగిస్తున్నది.

రాజస్తాన్ బిజెపి ప్రభుత్వం మంచినీటి సరఫరా రంగంలో ఎడిబి సంస్కరణలు అమలుచేస్తూ ఇటీవలనే 5గురు రైతులను పొట్టన పెట్టుకుంది. మొన్న ఫిబ్రవరిలో కేరళ సందర్శించిన ఎడిబి బృందం మంచినీటిపంపులకు మీటర్లు బిగించమని హుకుం జారీ చేసింది. అస్సాంలో ఎడిబి సంస్కరణల ఫలితంగా పబ్లిక్‌రంగ పరిశ్రమలు మరియు ఆర్టీసిలో వేలాదిమంది ఉద్యోగాలు కోల్పోయారు.

హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లోని మౌలిక సౌకర్యాలపై ఎడిబి కన్నుపడింది. 'నేషనల్ అర్బన్ రిన్యూవల్ మిషన్' పేరుతో అవి ప్రైవేటుపరం కానున్నాయి. మనం భరించలేని స్థాయిలో రేట్లు పెరగటమే తరువాయి. రాష్ట్రంలోని కొన్ని జాతీయ రహదారులు (ఉదా: హైదరాబాద్-మచిలీపట్నం) బి.ఓ.టి. పద్ధతిన ఎడిబి లోనుతో నిర్మించనున్నారు. ప్రైవేటు కంపెనీలు 30 సంవత్సరాలపాటు ఈ రోడ్లను తమ చేతుల్లో పెట్టుకుని మన వీపులు మోగించనున్నాయి.

ప్రైవేటీకరణకు బాటలు వేయటమే ఎడిబి వ్యూహం

పేదరికం పోవటానికి అభివృద్ధి జరగాలంటుంది ఎడిబి. దానికి ప్రైవేటు పెట్టుబడులు, లేబరుమార్కెట్ సంస్కరణలే మార్గమంటుంది. ఈ రెండూ వస్తే ఉపాధి పెరిగి పేదరికం 'హుష్‌కాకి' అవుతుందని చెపుతుంది. కానీ ఈ సంస్కరణలు అమలైన లాటిన్ అమెరికా, తూర్పుఆసియా దేశాల్లో నిరుద్యోగం, పేదరికాలు ఎందుకు పెరిగాయో ఎడిబి వద్ద సమాధానం లేదు.

పేదరిక నిర్మూలనే తన ప్రధాన ధ్యేయం అని చెప్పుకుంటుంది ఎడిబి. దాని వ్యూహం మాత్రం ధ్యేయానికి భిన్నంగా వుంది. ఉత్పత్తి రంగం నుండి, యజమాని పాత్ర నుండి ప్రభుత్వాలు తప్పుకుని సామాజిక రంగాలకే పరిమితం కావాలంటుంది. అంటే లాభాలు ప్రైవేటు రంగానికి, నష్టాలు ప్రభుత్వాలకా? ఎడిబి విధానాల వల్ల పేదరికం పెరగటం తప్ప తరిగే మార్గం లేదు. ఇటువంటి ఎడిబి మన దేశ ఆర్థిక వ్యవస్థను శాసించటాన్ని వ్యతిరేకించాలి.

పేదరికం నిర్మూలన మాటున దోపిడీ

సభ్య దేశాల్లో పేదరిక నిర్మూలనకు ప్రాజెక్టులు అమలు చేస్తానంటుంది ఎడిబి. ఆచరణలో ఆయా దేశాల ప్రాజెక్టుల కాంట్రాక్టులను బహుళజాతి కంపెనీలకు దోచిపెడుతుంది. ఎడిబిలో అమెరికా పెట్టిన పెట్టుబడుల (21వేల కో.రూ.)కు మించి ఆదేశ కంపెనీలు మెటీరియల్ సప్లయి, కన్సల్టెన్సీ సర్వీసు కాంట్రాక్టు ద్వారానే 25వేల కో.రూ. కొల్లగొట్టడం దీనికి రుజువు. అమెరికాతో బాటు జపాను, బ్రిటన్, జర్మనీ, ఆస్ట్రేలియా కంపెనీలు ఎడిబి అప్పులతో నిర్మించే ప్రాజెక్టు కాంట్రాక్టులను కొట్టేయటంలో ప్రథమ స్థానంలో ఉన్నాయి. సరళీకృత ఆర్థిక విధానాల అమలు వలన మన దేశంలో బహుళజాతి కంపెనీల దోపిడీ పెరిగింది. మహారాష్ట్రలో ఎన్రాన్, ఒరిస్సాలో అమెరికా ఎలక్ట్రిసిటీ సప్లయి (ఎఇఎస్) కంపెనీలు మనల్ని ఎలా దోపిడీ చేస్తాయో ప్రత్యక్షంగా చూశాం.

పెట్టుబడులు, పెన్షన్ మార్కెట్ సంస్కరణల అమలుకు ఎడిబి కృషి చేస్తుంది. షేర్ మార్కెట్ రూట్ ద్వారా ఇప్పటికే మన దేశీయ కంపెనీల్లో విదేశీ పెట్టుబడుల వాటా పెరగటం ఆందోళన కలిగిస్తుంది.

ఈ దోపిడీ తీవ్రతకు ఎడిబి సమావేశాలు బాటలు వేస్తాయి.

ఎడిబి చొరబాటును అడ్డుకోవాలి.

గత ఎన్డీయే బాటలో కేంద్రంలోని నేటి యుపిఎ ప్రభుత్వం నడుస్తూ షరతులతో కూడిన ఎడిబి అప్పులకు ఎగబాకుతున్నది. 60 నగరాల్లో అమలయ్యే 'నేషనల్ అర్బన్ రిన్యూవల్ మిషన్' కూడా దీన్లో భాగమే. ఎన్‌యుఆర్ఎంకు ఎన్డీయే హయాంలోనే బీజం పడింది.

రాబోయే 3 సంవత్సరాల కాలంలో 33వేల కోట్ల రుణాలతో మన దేశంపై ఎడిబి వ్యూహం పన్నింది. రవాణా,పట్టణ మౌలిక సౌకర్యాలు, విద్యుత్తు రంగాల ప్రైవేటీకరణకు పథకాలు రచించిపెట్టింది.

ప్రైవేటు పెట్టుబడులకు లాభాలు చేకూర్చి, ప్రజలను దివాళా తీయించే ఎడిబి విధానాలను ఎదిరిద్దాం. ఎడిబి విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే సదస్సులను, జిల్లా కేంద్రాలు, హైదరాబాద్‌లో జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేద్దాం!.

- పి. అజయ్‌కుమార్

తమిళనాడులో శ్రామిక మహిళల భారీ ప్రదర్శనలు

తమిళనాడు రాష్ట్ర శ్రామిక మహిళా సమన్వయ కమిటీ శ్రామిక మహిళా సమస్యలపై భారీ ప్రదర్శనలు చేయాలని నిర్ణయించింది. 13 డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమము ఉద్దేశించబడినది. రాష్ట్రంలోని చెన్నయ్, మధురై, తిరుచి, తిరుపూర్, నాగర్‌కోయిల్‌లలో ప్రదర్శనలు జరిగాయి. ఈ కేంద్రాలలో 12వేల మంది పాల్గొన్నారు.

ఈ కేంద్రాల్లో వేలాది సంఘటిత, అసంఘటిత, మధ్య తరగతి రంగాల నుండి శ్రామిక మహిళలు ఈ భారీ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇన్సూరెన్సు, బ్యాంకు, విద్యుత్తుబోర్డు, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, నిర్మాణరంగం, కుట్టుపని, అప్పడాలు, అగర్‌బత్తి తయారు తదితర హోంబేస్డ్ శ్రామిక మహిళలు పాల్గొన్నారు.

ప్రదర్శనలు సాగిన రోడ్లకు ఇరువైపులా ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం, బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య, టెలికమ్యూనికేషన్ కార్మిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్లు తమదైన శైలిలో సంఘీభావాన్ని తెలియజేశాయి. వివిధ ఆఫీసుల్లో గేట్ మీటింగ్‌లు, గ్రూపు మీటింగులు వేశారు. సిఐటియు కరపత్రాలు, భారీ పోస్టర్లు ద్వారా ప్రజల, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించ కలిగింది. మధురై ర్యాలీలో సిఐటియు కార్యదర్శి, అఖిల భారత శ్రామిక మహిళా కమిటీ కార్యదర్శి డా॥ హేమలత ప్రసంగించారు. ప్రపంచీకరణ, సరళీకరణ నేపథ్యంలో శ్రామిక మహిళలకు పెరుగుతున్న అభద్రతా భావం, మృగ్యమైపోతున్న సౌకర్యాలు, పనిభారం, హక్కులు హరింపు సమస్యలపై వక్తలు మాట్లాడారు.

అంగన్‌వాడీ కార్మికుల గౌరవవేతనం పెంపు

ఉత్తరాంచల్ అంగన్‌వాడీ వర్కర్సు నిరంతర పోరాటాల ఫలితమే నేడు వారు వేతనం పెంచుకున్నారు. దానికి సారధ్యం వహించింది సిఐటియు. ఈ పోరాటం 2003 నుండి అనేక అంచలుగా కొనసాగినది. సిఐటియు నాయకులు విజ్ఞప్తులను సంబంధిత అధికారులకు, మంత్రులకు ఇచ్చారు. 5 రాష్ట్రాలు కలిసి డెహరాడున్‌లో సదస్సును నిర్వహించారు. ఆ సదస్సులో ఉత్తరాంచల్ ముఖ్యమంత్రి వర్కర్స్‌కు రూ.1500, ఆయాలకు రూ.750 జనవరి 2006 నుంచి వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. అమలు చేయటంలో జాప్యం చేశారు. సిఐటియు నాయకత్వంలో పోరాడి ఆ ఉత్తర్వులను అమలు చేయించుకున్నారు.

హమాలీలకు గుర్తింపు కార్డులు



ఖమ్మంజిల్లా ఆల్ హమాలీ & రైస్‌మిల్స్ వర్కర్స్ యూనియన్‌కు (సిఐటియు) బూర్గంపాడు ఎమ్మార్వో ... హమాలీకు గుర్తింపుకార్డులను ఇచ్చారు.

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో....

లాలాపురం గ్రామపంచాయితీ

కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా

కా॥ సుందరయ్య

శ్రీతమ్మినేని వీరభద్రం
ఎం.ఎల్.ఎ.

శ్రీమోదుగు పుల్లయ్య
సర్పంచ్

కె. నాగరాజు, కార్యదర్శి

షేక్ సైదులు, వైస్ ప్రసిడెంట్

వార్డు మెంబర్స్ :

షేక్ పెద్దసైదులు - 1వ వార్డు మెంబర్
షఫీద్ మెహబ్ ఆలీ - 2వ వార్డు మెంబర్
కొమ్ము వెంకటేశ్వర్లు - 3వ వార్డు మెంబర్
బందెల సత్యం - 4వ వార్డు మెంబర్
ఇమ్మడి స్వామి - 6వ వార్డు మెంబర్
షేక్ సోందు - 7వ వార్డు మెంబర్
ఇమ్మడి రాములమ్మ, 8వ వార్డు మెంబర్

- గ్రామంలో 4 కల్వర్టుల నిర్మాణం సుమారు లక్ష రూ.లు
- మంచినీటి కోసం ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం రూ. 8 లక్షల 90 వేలు
- లాలాపురం నుండి మల్లుపల్లి లింకురోడ్డు (మట్టిరోడ్డు) నిర్మాణం రూ.2 లక్షలు
- జిమ్మకొయ్యతండ నుండి మల్లుపల్లి లింకు రోడ్డు (మట్టిరోడ్డు) నిర్మాణం రూపాయలు 1 లక్ష 60 వేలు
- లాలాపురం ఎస్.సి. కాలనీ నుండి శాంతినగర్ వరకు మట్టిరోడ్డు నిర్మాణం రూ. 5 లక్షలు
- తాళ్ళచెరువు కట్టనిర్మాణం రూ.2 లక్షలు
- గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం లక్ష
- జిమ్మికుంటతండ నుండి పాత లాలాపురం లింకు రోడ్డు (మట్టిరోడ్డు) 3 లక్షలు రూపాయలు.
- బి.సి. కాలనీలో డ్రైనేజీ నిర్మాణం రూపాయలు 1 లక్ష 60 వేలు.

విశాల ఐక్యతకు మోకాలు అడ్డొద్దు!

7వ వేతన ఒప్పంద ఏరియర్స్ ఒకేసారి వెంటనే చెల్లించాలని, తదితర డిమాండ్లపై సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) దశల వారి ఆందోళనలు చేసింది. ఐక్య ఉద్యమాలకోసం అన్ని కార్మిక సంఘాల నాయకత్వాలకు విజ్ఞప్తి చేసింది. ఎవరూ కలిసి రాలేదు. ఈ స్థితిలో మార్చి 22న సిఐటియు ఇచ్చిన టోకెన్ సమ్మె పిలుపులో పాల్గొన్న కార్మికులను సిఐటియు అభినందిస్తున్నది.

"ఐక్యంగా పోరాడుదాం- ఏరియర్స్ సాధించుకుందాం" అని అన్ని సంఘాలకు విజ్ఞప్తి చేస్తూ సిఐటియు 25వేల కరపత్రాలు వేసింది. అన్ని కార్మిక సంఘాలతో ఫిబ్రవరి 28న మరియు మార్చి 4న ఐక్య సమావేశాలు ఏర్పాటు చేసింది. ప్రధాన సంఘాలు కలిసి రాలేదు. "కార్మికులపై ప్రేమవుంటే కలిసి పోరాటాలు చేద్దాం రండి" అని మరో 25వేల కరపత్రాలు పంచింది. చివరికి మార్చి 22న సమ్మె పిలుపునిచ్చింది. సమ్మెను జయప్రదం చేయడానికి ఇల్లందు, కొత్తగూడెం, గోదావరిఖని, భూపాలపల్లి ఏరియాల్లో బహిరంగ సభలు నిర్వహించింది. అన్ని ఏరియాల్లో పత్రికా సమావేశాలు, పిట్ మీటింగ్‌లు, పోస్టర్ల ద్వారా సమ్మె ప్రచారం చేశాం. 40వేల బ్యాడ్జీలను అన్ని బావులపై పెట్టి మార్చి 20న డిమాండ్ డే నిర్వహించాం. మరో 25వేల కరపత్రాలు వేశాం. గోదావరిఖనిలో సైకిల్ ర్యాలీ నిర్వహించాం. సమ్మెరోజు బావుల వద్ద ప్రచారం చేస్తున్నందుకు భూపాలపల్లి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులతో సహా 10మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టులను ఖండిస్తూ ఇల్లందులో రాస్తారోకో జరిగింది. భూపాల పల్లి, గోదావరిఖనిలలో యాజమాన్య దిష్టిబొమ్మను దగ్ధం చేశాం.

మార్చి 22వ తేదీన సమ్మె పిలుపు ఇచ్చిన ఎఐటియుసి, హెచ్ఎంఎస్, టిఎన్‌టియుసి, టిజిబికెఎస్ సంఘాలు తమ సమ్మెను వాయిదా వేసుకున్నట్లు మార్చి 29న ప్రకటించారు. మార్చి 20వ తేదీన ముఖ్యమంత్రితో మాట్లాడి సమ్మె విరమించారు. ఏలాంటి ఒప్పందం లేదు. కనీసం నిర్దిష్ట హామీ కూడా లేదు. అయినా సమ్మె విరమించి తమ నిజస్వరూపాన్ని తెలియజేశారు. సిఐటియుతో ఐక్య కార్యాచరణలో ఉంటే సమ్మె విరమించడం కుదరదు. కాబట్టే కలిసి రాలేదని స్పష్టమవుతున్నది. అన్ని ప్రతికలు, టివీలు ఈ వార్తనూ ప్రముఖంగా ప్రచురించాయి. దానితో సమ్మె ఉపసంహరించబడిందనే వాతావరణం ఏర్పడింది.

గుర్తింపు యూనియన్ ఐఎన్‌టియుసి యాజమాన్య చంకన దూరింది. పైరవీలతో పబ్బం గడుపుకుంటుంది. పోరాటాలంటేనే చీదరించుకుంటున్నది. ఐఎన్‌టియుసి, యాజమాన్యం కలిసి పెద్ద పోస్టర్లు, కరపత్రాలు వేశారు. సమ్మెలో పాల్గొన్న వద్దని మైకుల ద్వారా ప్రచారం చేశారు. పత్రికల్లో, టి.వీల్లో ప్రకటనలు చేశారు. అన్ని బావులపై పెద్దఎత్తున పోలీసు బలగాలనూ మోహరించారు. ఐఎన్‌టియుసి నాయకులు, పోలీసులు, యాజమాన్యం కలిసి కార్మికులను బలవంతంగా పనుల్లోకి దించారు. ఐనప్పటికీ 25శాతం కార్మికులు సమ్మెలో పాల్గొనటం యాజమాన్యం పద్ధతుల పట్ల వున్న వ్యతిరేకతకు నిదర్శనం.

రెండవ పెద్ద సంఘంగా ఉన్న ఎఐటియుసి పైకి ఏం చెప్పినా ఆచరణలో ఐక్యపోరాటాలకు దూరంగా వుంటున్నది. ఐఎన్‌టియుసిని తిట్టడం ద్వారానే లబ్ధిపొందాలని చూస్తున్నది. ఎఐటియుసి తదితర రిప్రజెంటేటివ్ సంఘాలు యాజమాన్యం గీసిన గీత దాటడం లేదు. కోడ్ ఆఫ్ డిసిప్లేయిన్ భ్రమల్లో మునిగి తేలుతున్నారు. ఐక్యకార్యాచరణకూ తాను సిద్ధమని చెబుతున్నది. కాని ఇతర రిప్రజెంటేటివ్ సంఘాలు అంగీకరించడం లేదనే సాకు చూపిస్తున్నది. కాని సమ్మె జయప్రదం చేయడానికి సిఐటియుతో కలిసి కార్యక్రమాలు చేయడానికి నిరాకరిస్తున్నది.

ఐఎఫ్‌టియు నాయకత్వంలోని జెఎసి ఒంటెద్దు వైఖరి అవలంబిస్తున్నది. భావసారూప్యత కలిగిన వారితోనే కలిసి పని చేస్తామని సిఐటియుతో కలిసి పని చేయమని లేఖ వ్రాశారు. యాజమాన్యాలను, ప్రభుత్వాలపై విమర్శకంటే ఇతర యూనియన్లను విమర్శించటమే వీరిని నిత్యకృత్యం. కేంద్ర కార్మిక సంఘాలతో కలవకుండానే ఒంటరిగా పోరాడుతామని ఐఎఫ్‌టియు పగటి కలలు గంటున్నది. ఈ వైఖరి ఏవిధంగా సరి అయిందో, ఎవరికి ఉపయోగపడుతుందో వారే ఆలోచించుకోవాలి.

ఈ స్థితిలో ఐక్య ఉద్యమాలకోసం సిఐటియు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.

ఈ విధంగానే ఎవరికి వారు ఐక్యతకు మోకాలొడ్డితే కార్మికులకు తీరని నష్టం జరుగుతుంది. అందుకే కార్మికులంతా పిట్ స్థాయి నుండి ఐక్యం కావాలి. కలిసి పోరాడాలని అన్ని కార్మిక సంఘాలపై ఒత్తిడి తేవాలి. నిజంగా కార్మికులపై ప్రేమ వుంటే, కార్మిక ప్రయోజనాలే తమ ప్రయోజనాలని అన్ని సంఘాలు భావిస్తే ఎందుకు ఐక్యం కావడం లేదని నిలదీసి అడగాలి. యాజమాన్యానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఎల్లప్పుడు కార్మికుల పక్షాన్నే ఉంటామని చెప్పే సంఘాల ఐక్య ఉద్యమాలకు వచ్చే ఆటంకాలేమిటో చెప్పమని నిలదీయాలి. ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రస్తుత పరిస్థితి నుండి కార్మికుల్ని కాపాడగలుగుతాం. యాజమాన్య, ప్రభుత్వ దాడులను తిప్పికొట్టగలుగుతాం.

– బి.బిక్షమయ్య

మాట తప్పితే మరో పోరాటం!

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఎంసిహెచ్), శివారు మున్సిపాలిటీలలో పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు 10,000 మందికిపైగా పనిచేస్తున్నారు. కనీస వేతనం చెక్కు రూపంలో బ్యాంకు ద్వారా చెల్లించాలని, ఇ.ఎస్.ఐ., ఇ.పి.ఎఫ్. వంటి చట్టబద్ధ సౌకర్యాలతోపాటు మరో 8 కోర్కెల సాధన కోసం మార్చి 8 నుండి 17వ తేదీ వరకు విస్తృత ఆందోళనను చేపట్టాము. మార్చి 18 నుండి నిరవధిక నిరాహార దీక్షకు ఎంసిహెచ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు జె. వెంకటేష్ పూనుకున్నారు. మద్దతుగా సంఘీభావ ధర్నాలు, రిలే నిరాహారదీక్షలు, ప్రదర్శనలు, దిష్టిబొమ్మల దగ్ధం నగరంలో ఉధృతంగా సాగాయి.

సి.పి.ఐ(ఎం) ఎం.పి. మధుగారు, సి.పి.ఐ.(ఎం) శాసన సభ్యులు తమ్మినేని వీరభద్రం, జె.రంగారెడ్డి, సున్నం రాజయ్య గారలు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు. ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చింది. ఎం.సి.హెచ్. అడిషనల్ కమీషనర్ నిరాహారదీక్షా శిబిరం వద్దకు వచ్చి స్పష్టమైన హామీ నివ్వడంతో మార్చి 21న దీక్షలు విరమించాము.

ఎం.సి.హెచ్. మరియు మున్సిపాలిటీలలోని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల కోసం గత ఐదు, ఆరు సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నాము. ఫలితం వచ్చేదాకా ఉద్యమించాలన్న స్ఫూర్తి ఈ పోరాటానికి అక్షరాలా సరిపోతుంది. 2004 డిసెంబర్‌లో ఎంసిహెచ్ సంస్థ కాంట్రాక్టర్లకిచ్చిన టెండర్‌లో కనీస వేతనాలు చెక్కు / డి.డి. రూపంలో చెల్లిస్తామని, ఇ.ఎస్.ఐ., ఇ.పి.ఎఫ్. వంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు పరుస్తామని పేర్కొంది. ఇ.ఎస్.ఐ., ఇ.పి.ఎఫ్. అమలు 150 యూనిట్లకుగాను 50 యూనిట్లలో అమలు జరిగింది. కనీస వేతనాల విషయంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. 2005 జనవరి నుండి 2006 మార్చి వరకు 2 ప్యాకేజీల (ప్యాకేజి గడువు 7 మాసాలు) గడువు పూర్తి కావచ్చింది. ఈ 14 మాసాల కాలంలో రాయబారాలు, డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం, ధర్నాలు, ప్రదర్శనలు, హెడ్డాఫీస్ ముట్టడి, పికెటింగ్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వం, అధికారుల్లో కనీసమైన స్పందన లేదు. ఈ స్థితిలో చావో, బ్రతుకో తేల్చుకోవాలని నిరవధిక నిరాహార దీక్షలకు అంకురార్పణ జరిగింది.

ఆందోళన - అనుభవాలు : తొలుత సి.ఐ.టి.యు. ఆఫీస్ బేరర్స్, కమిటీలలో వివరంగా చర్చించాము. ఎం.సి.హెచ్. ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్ బేరర్స్, కమిటీ సమావేశమై కార్యాచరణను ఖరారు చేసింది. తొలిదశలో కమిషనర్లకు వినతి పత్రాలు అందజేశాము. అనంతరం ఇ.పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. కార్యాలయాలవద్ద ధర్నాలకు కార్మికులను పెద్ద సంఖ్యలో కదిలించాము. ఎం.సి.హెచ్. అడిషనల్ కమీషనర్‌కు వారంరోజుల ముందు నోటీస్ అందజేశాము. సానుకూల సమాధానం రాకపోతే నిరవధిక నిరాహార దీక్షలకు పూనుకుంటామని హెచ్చరించాము. జిల్లా కలెక్టర్, కార్మికశాఖ కమీషనర్‌కు లేఖలు యిచ్చాము. గత్యంతరం లేని స్థితిలో మార్చి 18 నుండి నిరవధిక నిరాహారదీక్షలు ప్రారంభించాము. సంఘీభావంగా 24 గంటల రిలే దీక్షలలో రోజుకు 8 మంది చొప్పున పాల్గొన్నారు. మద్దతుగా ఉప్పల్, మల్కాజ్‌గిరి, ఎల్.బి.నగర్, గడ్డిఅన్నారం, కాప్రా మున్సిపాలిటీలలో నిరాహార దీక్షలు / ధర్నాలు నిర్వహించారు. జోన్లలో దిష్టిబొమ్మల దగ్ధం జరిగింది. 3 రకాల కరపత్రాలు 11,000 ముద్రించి పంపిణీ చేశాము. 2 రకాల పోస్టర్లు 5,000 అంటించాము. కార్యక్రమాల్లో 5 వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. మరో 3 వేల మంది పని ప్రదేశంలో జరిగిన నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు.

కార్మికుల స్పందన : కాంట్రాక్ట్ కార్మికులలో అత్యధికులు దళిత, బలహీన వర్గాలకు చెందిన వారు, నూటికి ఎనభై మంది మహిళలు. ప్రభుత్వ విధానాల్లో భాగంగా 1990 నుండి కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థ ప్రారంభమైంది. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.1040లతో ప్రారంభమై నేడు రూ.2386లు అయినా కనీస వేతనాలు అందక ఈ కార్మికులు అన్యాయమౌతున్నారు. అనునిత్యం సిఐటియు పోరాడుతూనే ఉంది. ఈ కృషిని **మున్సిపల్ కార్మికులు అర్థం చేసుకున్నారు. కార్మికుల మనోభావాలు వారి మాటల్లో ఈ విధంగా ఉన్నాయి. "నిజాయితీగా పోరాటంలో నిలబెట్టి హక్కుల కోసం నిలబడింది. అక్షరాలురాని, నిరుపేదమహిళలమైన మమ్మల్ని ఉద్యమ పథంలో నడిపింది సిఐటియు, చివరికి మా నాయకులు ప్రాణాలు సయితం లెక్కచేయకుండా నిరవధిక దీక్షలకు పూనుకోవడం సిఐటియు కాబట్టే సాధ్యమైంది, మా శరీరంలో ప్రాణమున్నంత వరకూ ఎర్ర జెండాను, సిఐటియు ను అంటిపెట్టుకుని ఉంటామని ముక్త కంఠంతో చెప్పారు".** సమస్యను పరిష్కరించకపోతే ప్రభుత్వంతో తలపడటానికి ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడతామని స్పష్టం చేశారు.

కుదిరిన అవగాహన : కనీసవేతనాలు, ఇ.ఎస్.ఐ., ఇ.పి.ఎఫ్. వంటి ప్రధాన డిమాండ్లతోపాటుగా మరో ఎనిమిది కోర్కెలను పరిష్కరించేందుకు ఎం.సి.హెచ్. అడిషనల్ కమీషనర్ మున్సిపల్ శాఖా మాత్యుల సమక్షంలో మార్చి 25 న అంగీకరించారు. 2006 ఏప్రిల్ 15 నుండి కొత్త ప్యాకేజీ అమలులోకి వస్తుందని, ఈ కోర్కెలను అందులో పొందుపరుస్తామని, 3 నెలల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

పోరాట ఫలితం - ఈ విజయం: కార్మికులంతా సంఘటితంగా పోరాడారు. అనేక సంఘాల, యూనియన్ల సంఘీభావం ఈ పోరాటానికి నైతిక బలాన్నిచ్చింది. సిపిఐ(ఎం) పార్టీ నుండి లభించిన రాజకీయ మద్దతు తోడైంది. ప్రభుత్వం మాట తప్పితే మరో పోరాటానికి సిద్ధం కావాలి.

- జె. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి,
సిఐటియు హైదరాబాద్ నగర కమిటీ

అరుణాంజలి

జోహార్ కామ్రేడ్ అనిల్ బిస్వాస్

సిపియం పొలిట్‌బ్యూరో సభ్యులు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ బిస్వాస్ మార్చి 26న బ్రెయిన్ హెమరేజ్‌తో కన్నుమూశారు. అనిల్ బిస్వాస్‌కు భార్య, కుమార్తె ఉన్నారు. 1944 మార్చి 1న జన్మించారు. 1963లో బెంగాల్ ప్రావిన్షియల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్‌లో ఆహార కొరతపై జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ ఉద్యమంలో కుడికాలుకు బులెట్ గాయమై జీవితాంతం బాధించింది. అయినా ఉద్యమబాటను వీడలేదు. అదే ఏడాది ఆయన సిపిఐ (యం)లో చేరారు. 1966లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎంఎ పట్టా పొందారు. సిపియంలో అనేక బాధ్యతలు నిర్వహిస్తూనే, 1983 నుండి కలకత్తా విశ్వవిద్యాలయం సెనేట్‌కు వరుసగా మూడుసార్లు ఎన్నికయ్యారు. 2001 నుండి "మార్క్సవాదీ పథ్"కు ఎడిటర్‌గా ఉన్నారు. అంతర్జాతీయ పరిస్థితి, కమ్యూనిస్టు నిర్మాణంపై ఆయన 15కు పైగా పుస్తకాలు రచించారు. బెంగాలీలో రచించిన 'వన్ వరల్డ్ టూ సిస్టమ్స్', 'వన్ డికేడ్ ఆఫ్టర్ కొలాప్స్ ఆఫ్ సోవియట్ యూనియన్', 'ఫ్యూచర్ ఆఫ్ సోషలిజం', వన్ నేషన్ బిల్డింగ్', వాల్యూస్ ఆఫ్ కమ్యూనిస్ట్ మూవ్‌మెంట్', 'బూర్జువా వాల్యూస్ వెర్సస్ సోషలిస్టు వాల్యూస్', తదితర పుస్తకాలను రచించారు.

జోహార్ కా॥ఎ.ఎస్.దేవ్

ఎఐఐఇఎ సంయుక్త కార్యదర్శి, వెస్ట్‌జోన్ ప్రధాన కార్యదర్శిగానూ ఎంతోకాలంగా ఉత్తమ సేవలందించిన కామ్రేడ్ ఎ.ఎస్.దేవ్ మార్చి 22న మరణించారు.

పడాలకు శ్రద్ధాంజలి

ప్రముఖ స్వతంత్ర సమర యోధులు, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు, రాజమండ్రి నివాసి శ్రీ పడాల రామారావు ఏప్రిల్ 5న మృతి చెందారు. గత ఐదు దశాబ్దాలుగా వామపక్ష ఉద్యమంతో పెనవేసుకున్న పడాల రామారావు అభ్యుదయ రచయిత కూడా. భవననిర్మాణరంగం, చేనేత, బుక్‌బైండింగ్ మొదలగు అసంఘటిత రంగ కార్మికోద్యమాలతో పడాల కృషి ఉన్నది. అలాగే కారల్‌మార్క్స-ట్రేడ్ యూనియన్‌లు, అల్లూరి సీతారామరాజు పరిశోధనా గ్రంథం, నాటకం పడాలకు పేరు తెచ్చి పెట్టాయి.

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో....

HERO HONDA

శ్రీ రామ్ మోటార్స్

చర్ల రోడ్, భద్రాచలం, ఖమ్మంజిల్లా

ఆథరైజ్డ్ హీరో హోండా షోరూమ్

భద్రాచలం పట్టణంలో

హీరోహోండా ఏకైక ఆథరైజ్డ్ ఆటోమేటిక్ వర్క్‌షాపు
ప్రారంభించామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.
మావద్ద అన్ని రకముల
హీరోహోండా వెహికల్స్, జెన్యూన్‌స్పేర్ పార్ట్స్, పాస్‌పోర్టు సౌకర్యం
వారెంటీటైమ్‌లో వారెంటీ స్పేర్ పార్ట్స్ వెంటనే మార్చబడును

అన్ని రకముల హెల్మెట్లు మా వద్ద లభించును. మరియు బ్యాంకర్స్ ఫైనాన్స్ (రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు) సౌకర్యం కలదు.

సంప్రదించవలసిన నెంబర్లు:
08743-232299
సెల్: 9866742177, 9866743577

ఫ్రాన్స్‌లో పోరాటాల వెల్లువ

మార్చి 8న ఫ్రాన్స్ ప్రభుత్వం, ఫస్ట్ ఎంప్లాయిమెంట్ కాంట్రాక్ట్ (సిపిఇ) చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టం ప్రకారం ఉద్యోగంలో కొత్తగా చేరిన 26 ఏళ్ళ వయస్సు వారిని ఏ కారణం చూపకుండా రెండేళ్ళలోపు తొలగించవచ్చు. దీని ద్వారా యాజమాన్యాలకు, కంపెనీలకు ఉద్యోగులపై నిరంకుశ అధికారాలు లభిస్తాయి. ఈ నిబంధనలు ఉద్యోగభద్రతకు తీవ్ర విఘాతం కల్పించటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు.

నిరసనల నేపథ్యంలో ఫ్రాన్స్ ప్రధాని డొమినిక్ విల్లేపిన్ కొత్త చట్టం గురించి మాట్లాడుతూ 'కొత్త చట్టంలో పని చేయటానికి అవకాశం లభిస్తుంది. నిరుద్యోగం తగ్గిపోతుంది. దానిని ఉపసంహరించేది లేదు" అని అన్నారు.

ఫ్రాన్స్‌లో నిరుద్యోగ వేటు ఎన్నడూలేని విధంగా 23శాతానికి పెరిగింది. వలస కార్మికులు నివసించే పట్టణ శివారు ప్రాంతాలలో నిరుద్యోగం దాదాపు 50శాతాన్ని మించింది. ఉద్యోగాలు దొరకటమే గగన మవుతున్న తరుణంలో కొత్త చట్టం వలన మరింత అన్యాయం జరుగుతుందనే భావం పెరిగింది.

రానున్న అధ్యక్ష ఎన్నికలలో పోటీకి సన్నద్ధమవుతున్న యుఎంపి పార్టీ నేత సార్‌కోజీ మాటలను గమనిద్దాం. "20 ఏళ్ళ నుండి పెరుగుతున్న నిరుద్యోగం, నత్తనడక నడుస్తున్న ఆర్థిక వ్యవస్థ, పడిపోతున్న కొనుగోలు శక్తి, 19. 1 నుండి దేశంలో 7సార్లు ప్రభుత్వంలో రాజకీయ మార్పులు. ఈ సంక్షోభ పరిస్థితిలో తల్లితండ్రుల మనోవేదన, విద్యార్థులలో పెరుగుతున్న అభద్రతా భావాన్ని ఎవరు కాదనగలరు."

ఈ నేపథ్యంలో కొత్త చట్టంపై దేశవ్యాపితంగా నాలుగు వారాలలో 3సార్లు దేశవ్యాపితంగా ప్రదర్శనలు జరిగాయి. వందల మంది అరెస్టయ్యారు. ప్రదర్శనలపై పోలీసులు లాఠీచార్జీ, భాష్పవాయు ప్రయోగంతో అనేకమంది గాయాలపాలయ్యారు. ప్రభుత్వం నుండి ఖచ్చితమైన హామీలు రానందున మరింతమంది ఈ నిరసనలలో కలుస్తున్నారు.

విద్యార్థుల నుండి ప్రారంభమైన ఈ నిరసన వలన దేశంలో 84 విశ్వవిద్యాలయలలో దాదాపు 64 విశ్వవిద్యాలయాలు సమ్మె వలన మూతబడ్డాయి. స్కూలు విద్యార్థులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా ఉపాధ్యాయులు కూడా.

విద్యార్థుల హెచ్చరికలను ప్రభుత్వం పెడచెవిన పెట్టడంతో కార్మికసంఘాలు రంగంలో దిగాయి. ఇప్పుడు విద్యార్థి, కార్మికసంఘాలు, వామపక్షాలు నిరసనను ముందుకు నడిపిస్తున్నాయి. కొత్తచట్టానికి అవకాశం ఇస్తే రానున్న కాలంలో ఉన్న కార్మిక హక్కులు కూడా హరిస్తాయనే భావన కార్మికుల్లో ఉంది. తల్లిదండ్రులు, రిటైర్ అయినవారు తమ పిల్లల భవిష్యత్‌కి ఈ చట్టం నష్టమని భావించి ఈ సమ్మెలను బలపరుస్తున్నారు.

దీనితో అధ్యక్షుడు జాక్వేస్ చివాక్, ప్రధాన డొమినిక్ విల్లేపిన్ చట్టం ఉన్నప్పటికీ దాని అమలు జరపడంలో కొన్ని సవరణలు చేస్తూ మరో చట్టం తెస్తామని ప్రతిపాదించారు. విద్యార్థులు, కార్మికసంఘాలు చట్టాన్నే పూర్తిగా ఉపసంహరించాలంటున్నారు. ఈ పోరాటాల వెల్లువ యూరప్ దేశాలన్నింటా వ్యాపించే అవకాశముంది. ఉద్యమం మరింత ఉధృతం కానుంది.

తల్లంపాడు గ్రామపంచాయితీ

ఖమ్మం జిల్లా






కా॥సుందరయ్య | శ్రీతమ్మినేని వీరభద్రం, ఎం.ఎల్.ఎ., ఖమ్మం | శ్రీరెంటాల ఆనంద్, సర్పంచ్ | శ్రీపులివెల పుల్లయ్య, కార్యదర్శి

అభివృద్ధి పనులు :

1. గ్రామపంచాయితీ కార్యాలయం - రూ.3.5 లక్షలు ఎం.పి. రాజ్యసభ (వైఆర్‌కె)
2. అంతర్గత సిమెంట్ రోడ్లు -రూ.20 లక్షలు జడ్.పి., ఎస్‌జిఆర్‌వై , మండల ఫండ్స్
3. తల్లంపాడు నుండి యదవల్లి - లింకు రోడ్డు నిర్మాణం 24లక్షలు (జడ్.పి. నిధులు)
4. అంతర్గత రోడ్లు నిర్మాణం - రూ.3 లక్షలు (ఎస్.జి.ఆర్.వై.)
5. మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ పైపులైను రూ.10 లక్షలు (ఆర్.డబ్ల్యూ.ఎస్. నిధులు)
6. నరసింహాపురం మంచినీటి పైపులు బోరు రూ.4 లక్షలు (ఆర్.డబ్లాయ.ఎస్)
7. దొంగవాగు లింకు రోడ్డునిర్మాణం 2 కి.మీ రూ.1.50 లక్షలు(పనికి ఆహార పథకం)
8. మంచినీటి బావి రూ.5 లక్షలు (పనికి ఆహార పథకం) పంచాయితీ నిధులు)
9. నరసింహాపురం నుండి పాలవాగు, లింకు దారి రూ.1 లక్ష పనికి ఆహార పథకం

వార్డు మెంబర్లు :

1. జొన్నలగడ్డ స్నేహాలత
2. మల్లీడి వెంకట కోటయ్య
3. గింజుపల్లి మల్లిఖార్జునరావు
4. బొడ్డు మోహన రావు
5. ఎర్రుబోయిన పద్మ
6. మోటపోతుల సైదులు
7. కాకి మంగమ్మ
8. రెంటాల సక్కుబాయి
9. కొట్టె వీరస్వామి
10. జిల్లపల్లి రాములు
11. తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు

వేమన ఉపేందర్, ఉప సర్పంచ్

సిబ్బంది :

వల్లభనేని విష్ణుకుమారి, గుమస్తా

చింతేటి చిన్న వీరయ్య, స్వీపరు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల మిలిటెంట్ పోరాటం

రెగ్యులరైజేషన్ డిమాండు చేస్తూ మార్చి 21న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు నిర్వహించిన "ఛలో అసెంబ్లీ"పై లాఠీలు విరిగాయి. సుమారు 50మంది కార్మికులకు గాయాలైనాయి. వెయ్యిమందిని అరెస్టు చేసి వేర్వేరు పోలీసు స్టేషన్లలో ఉంచారు. సుమారు 2 గంటలపాటు పోలీసులతో హోరాహోరీ పోరు.

అరెస్టు తర్వాత కూడా పోలీసు వాహనాలను ఆపి చిక్కడపల్లి, ఆర్టీసి క్రాస్‌రోడ్లలో రాస్తారోకో నిర్వహించారు. యుఇఇయుతో మొత్తం విద్యుత్ యాజమాన్యాలు చర్చలు జరుపుతామన్న నిర్దిష్ట వాగ్దానం మంత్రి షబ్బీర్ అలీ నుండి పొందటం ఈ పోరాటం సాధించిన విజయం.

ఏ నేపథ్యంలో ఈ పోరాటం?

గత 4,5 ఏళ్ళుగా కాంట్రాక్టు కార్మికుల వేతనాల సమస్యపై యుఇఇయు నాయకత్వంలో అత్యధిక జిల్లాల్లో మిలిటెంటు పోరాటాలు జరిగాయి. కొంత మెరుగుదల సాధించారు. హైదరాబాద్‌లో జి.ఓ.40 ప్రకారం డిస్ట్రిబ్యూషన్ కార్మికులు రూ.3020లు ప్రతినెలా చెక్కు రూపంలో పొందుతున్నారు. కడప, నెల్లూరు, మొదలైన మరికొన్ని జిల్లాల్లో కనీసవేతనాలు అమలు చేయించుకున్నారు. అయితే ఎన్ని రూపాల్లో పోరాడినా చాలా జిల్లాల్లో కనీసవేతనాలు అమలు కాలేదు. తీవ్ర అసంతృప్తితో వున్న కార్మికులు మిలిటెంటుగా కదిలారు.

సంవత్సరాల తరబడి కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నా రెగ్యులరైజేషన్‌కు నోచుకోకపోగా, కాంట్రాక్టు జెఎల్‌ఎంల దొడ్డిదోవలో కొందరు జొరపడ్తున్నారు. వారికి రూ.3500 జీతం, నెలనెలా డిపార్ట్‌మెంటే వేతనాలు చెల్లించడాన్ని, తమకు నెలల తరబడి కాంట్రాక్టర్లు, అధికార్ల ఇళ్ళ చుట్టు తిరిగినా దాన్లో సగం జీతం కూడా రాని స్థితి మిలిటెంటు పోరాటానికి మరో కారణం. 2004 ఎన్నికల ముందు తర్వాత వైఎస్ వాగ్దానాలు నీటి మీద రాతలేనా? 2003, 2004ల్లో జరిగిన ఛలో అసెంబ్లీలకు భిన్నంగా ఈసారి జరిగింది.

పేరుకు అన్ని పెద్ద సంఘాలు కాంట్రాక్టు కార్మికులను రకరకాల పద్ధతుల్లో ఊరిస్తున్నా, మార్చి 21న ఛలో అసెంబ్లీలో 5,6వేల మంది పాల్గొనడానికి కారణం యుఇఇయుపై ఉన్న అచంచల విశ్వాసం.

వాగ్దానాల అమలుకై పోరాటం

గత ప్రభుత్వ కాలంలో కాంగ్రెస్, టిడిపిలు కలిసి పాస్ చేసుకున్న (కాంట్రాక్టు కార్మిక చట్టానికి) సవరణ ప్రకారం కూడా ఇదంతా "కోర్" పనే. కోర్ పనిలో కాంట్రాక్టు కార్మికులను వాడరాదు. మరెందుకు వాడుతున్నారు? ఎంత కాలం ఇలా వాడతారు? సమాధానాలు దొరకని ప్రశ్నలివి.

కనీసం కాంట్రాక్టు జెఎల్‌ఎంల రిక్రూట్‌మెంట్‌లో ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల నుండే తీసుకోవాలన్న డిమాండుపై మంత్రిగారు కొద్దిగా సానుకూలంగా స్పందించారు. ఈ డిమాండు పరిష్కారం కోసం భవిష్యత్‌లో పోరాటం ఉధృతం చేయాల్సి వుంది. ఈ రెండు అంశాలు ఒక కోవకి చెందినవి.

ఎ.ఇ. నుండి పైనున్న అధికారులందరికి లంచాలు పెడ్తే తప్ప బిల్లులు పాస్‌కావని కాబట్టి కనీసవేతనా లివ్వలేమని కాంట్రాక్టర్లు బహిరంగంగా చెప్తున్నారు. యుఇఇయు దీన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళితే వాళ్ళు చేతులెత్తేశారు. రూ.3020కి బదులు రూ.1500-1700లు అంగీకరించమని కొందరు డి.ఇ.లే కార్మికుల్ని వత్తిడి చేస్తున్న ఘటనలు యూనియన్ దృష్టిలో వున్నాయి. కాంట్రాక్టర్లు, అధికారుల (కొన్ని డిస్కాంలలో డైరెక్టర్ స్థాయి అధికారులు కూడా) అపవిత్ర కూటమే కాంట్రాక్టు కార్మికుల దుర్భర జీవితాలకు ప్రధాన కారణం.

మార్చి 21నాడు యూనియన్ రాష్ట్ర నాయకులు కిరణ్, మురళి, గణపతి, సిపిఎం శాసనాసభ పక్ష ఉపనాయకులు ఎం.ఎ.గఫూర్‌తో కలిసి షబ్బీర్ అలీతో చర్చించారు. అన్ని డిస్కాంలు, జన్‌కో, ట్రాన్స్‌కో యాజమాన్యాలతో జాయింట్ మీటింగ్ నిర్వహిస్తానని మంత్రి వాగ్దానం చేశారు. ఈ మేరకు పోరాటం మరో ముందడుగుతో ముగిసింది.

– **ఆర్.సుధాభాస్కర్,** సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

పోరాటం ఫలం

డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో కింది స్థాయి (ఒఅండ్‌ఎం) ఉద్యోగ నియామకం కోసం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు మంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. ట్రాన్స్‌కో సిఎండి, డిస్కామ్‌ల సిఎండిలు సభ్యులుగా ఉన్న ఈ కమిటీ ఇచ్చే నివేదికను బట్టి ప్రస్తుత కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవడం, ఎంతోకాలంగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ ప్రమాదాలవల్ల ఎక్కువమంది మృత్యువాత పడుతున్నట్లు కొన్ని పత్రికల్లో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదన్నారు. సంఘటనలకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ కాపీలను తెప్పించామని, వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

సినిమా

తెలుగు సినిమా వెలుగు దుక్కిపాటి



తెలుగు సినీ నిర్మాతల్లో ప్రముఖులు, హీరో అక్కినేని నాగేశ్వర రావుకు మార్గదర్శకులు *శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు* మార్చి 26న ఆయన 89వ ఏట కన్నుమూశారు.

కృష్ణాజిల్లా పెయ్యేరు గ్రామం జన్మస్థలం. చిన్నప్పటి నుండి కళలంటే ఎనలేని ఆశక్తి ఉన్న మధుసూదనరావు ప్రజానాట్య మండలి, దర్శకడు కోడూరి అచ్చయ్యల సాహచర్యంతో నాటక, సినిమా రంగంపట్ల తనకంటూ ఒక దిశానిర్దేశాన్ని యుక్త వయసులోనే ఏర్పరుచుకున్నారు.

ఎం.ఆర్.అప్పారావు, కాజ వెంకట్రామయ్యలతో కలిసి ఆంధ్రనాటక కళాపరిషత్ నాటకాలను ప్రజానీకంలో ఉర్రూతలూగించడంలో దుక్కిపాటిది అందివేసిన చేయి. బళ్ళారి రాఘవ, ప్రజానాట్యమండలి ప్రభావంతో పౌరణిక ఇతివృత్తాలు కాకుండా సాంఘిక ఇతివృత్తాలపైనే దుక్కిపాటి దృష్టి సారించారు. నాటకం, సినిమా ఏ కళారూపమైనా అందులో కుటుంబం, సామాజిక, మానవీయ అంశాలతో పాటు అభ్యుదయానికి చోటిచ్చేవారు. ఆ క్రమంలోనే అక్కినేని, ఆదుర్తిలను కుడిఎడమలుగా చేసుకుని ఆణిముత్యాల్లాంటి చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు.

1951లో అక్కినేని చైర్మన్‌గా, దుక్కిపాటి మేనేజింగ్ డైరెక్టర్‌గా అన్నపూర్ణ కళాసంస్థ ఏర్పడింది. మొదటి చిత్రం 'దొంగరాముడు'. అప్పటివరకు వాహిని స్టూడియో వారికే పరిమితమైన దిగ్దర్శకులు శ్రీ కె.వి.రెడ్డిని 'దొంగరాముడు' చిత్ర దర్శకులుగా చేయడానికి దుక్కిపాటి పట్టువదలని కృషి చేశారు.

ఆ చిత్రం ఎంత ఘనవిజయం సాధించిందో అందరికి తెలుసు. సమకాలీన సమాజంలోని ఓ ప్రతికూల పాత్ర (దొంగ)ను కేంద్ర బిందువుగా చేసుకొని, తద్వారా చుట్టుప్రక్కల మానవ సంబంధంల్లో చెలరేగే అంతః బహిర్ ఘర్షణను ఓ దృశ్యకావ్యంగా మలిచారు గనుకనే ఆ సినిమా పండిత పామరులను రంజింపచేసి నవ్యత్వానికి తెరదీసింది. తప్పు చేసిన వాళ్ళని నిత్యం ఓ దోషిగా చూడరాదనే సంస్కరణ భావాన్ని అటు సమాజానికి, సమాజనికి నష్టం చేసే వారిలో మార్పురావాలనే భావం ఇటు నేరస్థులకు ఏకకాలంలో అందించడం, అదీ ప్రయోగాత్మక చిత్రంగా ముందుకు రావడం అప్పటిలో అది గొప్ప సాహసమే.

ఆ తర్వాత 'తోటికోడళ్ళు' చిత్రం. ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం. ఉమ్మడి కుటుంబాల్లో అన్నదమ్ముల మధ్య రక్త సంబంధం ఉండనే ఉంటుంది. బయట నుండి వచ్చే కోడళ్ళు వారి వారి కుటుంబాల నేపథ్యంలో నుంచి వచ్చి ఈ ఉమ్మడి చట్రంలో ఇమడటం, ఒక వైపు పెద్దల గౌరవం, ఇంకోవైపు పిల్లల అనురాగం, వీటిపై అనివార్యంగా పడే ఆర్థిక అంశాల వత్తిడి– ఇదంతా ఎవరి వారు ఏదో ఒక మోతాదులో అనుభవిస్తున్నప్పటికీ ఓ సాధారణ ప్రేక్షకుడుగా ఆ సినిమా చూస్తున్నప్పుడు ఆ కుటుంబంలో సంభవిస్తున్న పరిణామాలు క్షణక్షణం సంభ్రమాశ్చర్యాలుగా గోచరిస్తాయి. అలాగే ఈ చిత్రంలో కథానాయకుడు (అక్కినేని) ఓ రచయిత. రచయితకు కచ్చితంగా ప్రగతిశీల దృష్టి ఉండాలనే విధంగా ఈ చిత్రంలో ఓ పాట ఉంటుంది. అదే 'కారులో షికారుకెళ్ళే పాలబుగ్గల పసిడిదానా' ఆత్రేయ రాసిన ఈ పాటలో వర్గ దృష్టి మెండుగా ఉండటంతో నేటికీ ఈ పాటను శ్రీ శ్రీ రాశాడని ఎక్కువమంది భావిస్తుంటారు. ఈ చిత్రానికి జాతీయ అవార్డు రావడం గమనార్హం.

అలాగే 'మాంగల్యబలం', 'వెలుగు నీడలు', 'ఇద్దరు మిత్రులు', 'చదువుకున్న అమ్మాయిలు', 'డాక్టర్ చక్రవర్తి' వంటి క్లాసిక్ చిత్రాలు ఆదుర్తి దర్శకత్వంలో వచ్చాయి. 'వెలుగునీడలు'లో శ్రీశ్రీ గీతం 'పాడవోయి భారతీయుడా' నేటికీ మన కర్తవ్యాన్ని గుర్తు చేస్తూనే ఉంటుంది. దుక్కిపాటి దూరదృష్టికి ఇది నిదర్శనం.

'డాక్టర్ చక్రవర్తి' తొలి నవలా చిత్రం. రాష్ట్ర ప్రభుత్వ తొలి బంగారు నంది చిత్రం కూడా. ఇద్దరి మిత్రులు తొలి డబల్‌ఫోజ్ త్రిల్.

ఆ తదుపరి కె.విశ్వనాథ్ తొలి దర్శకత్వంలో 'ఆత్మగౌరవం', వి.మధు సూదన రావు దర్శకత్వంలో 'ఆత్మీయులు' వచ్చాయి. అక్కినేని సరసన వాణిశ్రీ హీరోయిన్ నటించడం ఈ చిత్రంలోనే ప్రథమం.

కథా ఎంపిక నుండి చిత్ర నిర్మాణ పూర్తి వరకు ఇలా ఎవరిలో ఏ ప్రతిభ ఉందో గమనించి తదనుగుణంగా వారికి సముచిత రీతిలో స్థానమిచ్చి నిలబెట్టడం, ప్రోత్సహించడం దుక్కిపాటి శైలి.

అందుకే ఆయన అస్తమించిన రోజున అక్కినేని విలపిస్తూ "నాలో సగం లేనంత బాధగా ఉన్నది. నన్ను బిడ్డకన్నా ఎక్కువగా చూశారు. సరైన మార్గంలో బ్రతకడం నేర్పారు" అని వాపోయారు.

జీవితంపై సాధికారత గల కథే చిత్ర నిర్మాణానికి ప్రాణమని, ప్రజలు మెచ్చే కళావిలువలతో బాధ్యతతో రూపొందించాల్సిన చిత్రాన్ని కేవలం వ్యాపార విలువలతోనే కొలవడం సరిగాద నేది దుక్కిపాటి భావన. అందుకే చివరి దశలో ఇమడలేక చాలా కాలంగా చిత్ర నిర్మాణానికి దూరంగా ఉండిపోయారు.

– శైలి

కవిత

ఎర

ప్రపంచీకరణ పదం మొదటిసారి
వినప్పుడు ఏదో తెలియని ఉద్వేగం
భూగోళ చిత్రపటంలో
సరిహద్దు రేఖలన్ని చెరిగి
కుల, మత, పేద, ధనిక వర్ణబేధం లేని
విశ్వనరుల వసుధైక కుటుంబం
ఏర్పడుతుందేమో అనుకున్నాను!
వినసొంపైన నినాదం వెనక
దాగిన నగ్న సత్యాల్ని యిప్పురిప్పురే చూస్తున్నాను!

ప్రపంచీకరణ వంచనలో
పడమటి నులివెచ్చని తాకిళ్ళకు
హృదయాంతరాలలోని తడి ఆరిపోతుంది!
నిజంగా అది కరిమింగిన వెలగపండు
పిల్లల్నే కాదు కోళ్ళనే తన్నుకుపోయే గద్దల్లా
మావనుకొన్నవన్నీ మానుండి
ఒక్కొక్కటి దూరమవుతున్నాయి.

మా పోలంలో ఏ పంట పండాలో
మాపిల్లలు ఏం చదవాలో
మేము నిర్ణయించటం లేదు.
పాడుతున్న పాట, ఆడుతున్న ఆట
వేసుకొన్న వేషం, చూస్తున్న వినోదం
అన్నీ ప్రపంచీకరణ త్రాసుపై
విఫణి వీధుల్లో సరుకులవుతున్నాయి
కార్పొరేట్ జలగల కరాళనృత్యంలో
మనిషి అస్తిత్వం ఒక ప్రశ్నార్థకం
ప్రపంచీకరణ పడగనీడలో
నేడు మా జీవితం గాలానికి గ్రుచ్చుకొని
చేపకు ఆహారమవబోతున్న 'ఎర'స్థితి.

■ ఎ.హరినాథ్‌రెడ్డి

శ్రీరామ నవమి సందర్భంగా వచ్చే భక్తులకు స్వాగతం - సుస్వాగతం

లక్షల విలువ చేసే ట్రాక్టర్ కొనుగోలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించి నిర్ణయం తీసుకోండి.

మీరు కొనుగోలు చేసే ట్రాక్టర్‌కు
అత్యధిక మైలేజ్ వస్తుందా!
రోజువారి నిర్వహణ ఖర్చు తక్కువ ఉందా!
గంటలతో నిమిత్తం లేకుండా
3 సం.లు వారంటీ ఉందా!
అత్యధిక రీసేల్ వాల్యూ ఉందా!

బ్యాంకుల ద్వారా మరియు
ఫైనాన్షియర్స్ ద్వారా (Easy Loans)
ఋణసౌకర్యం కల్పించబడును.

TAFE

30 హెచ్‌పి నుండి 80 హెచ్‌పి
వరకు అన్ని ట్రాక్టర్‌లు
డి.ఐ. మరియుడిస్క్ బ్రేక్‌లతో

ఆలోచించండి - నిర్ణయం తీసుకోండి
వివరాలకు సంప్రదించవలసిన చిరునామా
షరతులు వర్తిస్తాయి

భారత్ మోటార్స్ ఖమ్మం:ఫోన్:08742-222755, 9848177133

❑ సర్వే

అద్దె పెరిగింది... తిండి తగ్గింది!

వినిమయ ధరల సూచి (సిపిఐ) సర్వే :

కార్మికుల వేతనాలు, కరువుభత్యాన్ని నిర్ణయించడానికి, పెరిగే ధరల వల్ల వాస్తవ వేతనాలు తగ్గిపోకుండా చూడడానికి ఈ సిపిఐని ప్రభుత్వాలు ప్రాతిపదికగా తీసుకుంటాయి. కార్మికులు ప్రధానంగా ఏ అవసరాల కోసం సొమ్ము ఖర్చు పెడతారో వాటి ధరలు పెరిగేకొద్దీ ప్రభుత్వం కరువుభత్యాన్ని పెంచుతుంటుంది. అయితే కాలంతోపాటు ప్రజలు ఖర్చులు పెట్టే తీరు కూడా మారుతుంది. ప్రపంచం ప్రగతి సాధిస్తున్న కొద్దీ కొత్త కొత్త వస్తువులు, సేవలు పుట్టుకొస్తాయి. వాటి కోసం కొత్త ఖర్చులు మొదలవుతాయి. వాటి ధరల్ని బట్టి వేతనాల్ని సవరించాలి కదా! అందుకే కేంద్ర, రాష్ట్రాలు ప్రతి పద్దేళ్లకోసారి సర్వే చేసి కార్మికుల ఖర్చు తీరు ఎలా ఉందో తెలుసుకుంటాయి. కొత్తగా ఏర్పడ్డ అవసరాలు, వాటికి అవుతున్న ఖర్చుల్ని అంచనా వేస్తాయి. కానీ మన దేశంలో 1982లో ఇలాంటి సర్వే జరగ్గా ఆ తర్వాత 2001 దాకా మళ్లీ జరగలేదు. 2001 సర్వేను మొట్టమొదట పూర్తి చేసింది మన రాష్ట్రమే. పన్నెండు పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగిన ఈ సర్వేకి ఇటీవలే కేంద్రం ఆమోదం ముద్ర లభించింది. ఇక దీని ఆధారంగానే కరువు భత్యాన్ని నిర్ధారిస్తారు. ఈ సర్వేలో ఎన్నో ఆసక్తికరమైన అంశాలు బయట పడ్డాయని కేంద్ర కార్మిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.ఎం.జయపళన్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

✳ రాష్ట్రంలో కార్మికులు ఇంటి అద్దెపై పెట్టే వ్యయం విపరీతంగా పెరిగింది. 1982లో ఇది 7.62 శాతం ఉండగా ఇప్పుడు 11శాతానికి చేరింది. హైదరాబాద్‌లో అయితే ఇది మరీ అధికం. 12.1 నుంచి 17.8 శాతానికి పెరిగింది.

✳ రాష్ట్రవ్యాప్తంగా పాన్, గుట్కా వక్కపొడి, మత్తు పదార్థాల కోసం పెట్టే ఖర్చుశాతం బాగా తగ్గింది. హైదరాబాద్‌లో 3.4 నుంచి 2కు, గుంటూరులో 3.3 నుంచి 1.3కు, వరంగ్‌లో 5.9 నుంచి 2.1కి, విజయవాడలో 4.8 నుంచి 3.2కు పడిపోయింది. కానీ విజయనగరం- చిట్టివలస ప్రాంతంలో ఈ ఖర్చు రెట్టింపైంది. 1982లో 3.79శాతం ఉండగా ఇప్పుడు 7.5కు చేరుకుంది.

✳ విద్య, వైద్యం, వినోదం, టెలిఫోన్ వగైరాపై ఖర్చును సర్వేలో ఇతరత్రా ఖర్చులుగా పేర్కొన్నారు. 1982లో కార్మికుల ఖర్చులో వీటి వాటా 16.8% ఉంది. ఇప్పుడు 25.3%నికి పెరిగింది. విద్య, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరగడం దీనికి కారణం.

✳ ఆదాయంలో ఆహారంపై పెట్టే ఖర్చు శాతం 53.8 నుంచి 45.1కి తగ్గింది. కార్మికుల జీవన స్థాయి పెరగడం దీనికి ప్రధాన కారణం కాగా ఇతరత్రా కారణాలు కూడా కొన్ని ఉన్నాయి. ఆరోగ్యంపై అవగాహన పెరిగి ఏది పడితే అది తినకుండా కార్మిక కుటుంబాలు స్వయం నియంత్రణ పాటిస్తున్నాయి. గతంతో పోలిస్తే వేరుశనగ నూనె కన్నా కొవ్వు తక్కువగా ఉండే పొద్దుతిరుగుడు నూనె వాడటం అధికం కావడం ఇందుకో ఉదాహరణంగా చెప్పవచ్చు. (కేవలం ఇంటిలో తయారు చేసుకుని తినే ఆహారం కోసం ఖర్చు పెట్టే వ్యయాన్ని మాత్రమే లెక్కించారు. బయట తినే దానికి పెట్టే ఖర్చును పరిగణనలోకి తీసుకోలేదు)

✳

వినిమయ ధరల సూచిక

(బేస్ 2001=100)

సెంటర్ సీరిస్	జనవరి 2006	లింకింగ్ ఫ్యాక్టర్ (1982=100)
హైదరాబాద్	113	4.79
గుంటూరు	117	4.57
విశాఖపట్నం	116	
వరంగల్	119	
విజయవాడ	116	
గోదావరిఖని	121	
రాష్ట్ర సీరిస్		
విజయనగరం	121	
రాజమండ్రి	125	
జగ్గయ్యపేట	125	
తిరుపతి	122	
కొత్తగూడెం	122	
నిజామాబాద్	126	
ఆలిండియా	119	4.63
ఎ.పి	120	

(బేస్ 1982=100)

సెంటర్ సీరిస్	డిసెంబర్ 2005	లింకింగ్ ఫ్యాక్టర్ (1960=100)
ఆలిండియా	550	4.93
హైదరాబాద్	548	5.23
గుంటూరు	549	5.60
గూడూరు	515	
విశాఖపట్నం	530	
వరంగల్	572	
కొత్తగూడెం	567	
రాష్ట్ర సీరిస్		
విజయనగరం	474	
రాజమండ్రి	530	
విజయవాడ	497	
ఆదోని	526	
ఎన్ఎస్‌బి	523	
ఎంజిపి	518	
ఎ.పి.	534	

లింకింగ్ ఫ్యాక్టర్	1971=100	1960=100	1982=100
విశాఖపట్నం	2.48	1.87	4.64
రాజమండ్రి	2.55	1.81	4.26
వరంగల్	2.36	1.90	4.75
ఎన్ఎస్‌బి కాంప్లెక్స్	2.52	1.89	4.21
ఎ.పి	-	-	-
గోదావరిఖని (ఎంజిపి)	2.49	-	4.45
విజయవాడ	-	-	4.28
విజయనగరం	-	-	3.93
కొత్తగూడెం	-	3.25	4.58

సమాచార వనరు : డైరెక్టరు ఆఫ్ ఎకనమిక్స్ & స్టాటిస్టిక్స్ -
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీ చేసినది.
ది లేబర్ బ్యూరో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

Printed & Published by Sri.M.A.Gafoor On behalf of CITU A.P. State Committe from N.V.B Smaraka Kendram, 1-1-1-60/4, Musheerabad, Hyderabad - 20, Type setting & Printing at Prajasakti Daily Printing Press, RTC'X' Roads, Hyderabad - 20. Editor Y. Siddaiah.

శ్రీరామ నవమి శుభాకాంక్షలతో...

ఖానాపురం హవేలి గ్రామ పంచాయితీ

ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మంజిల్లా



గౌ॥ సంభాని చంద్రశేఖర్
శాసనసభ్యులు, పాలేరు

- పరిశుభ్రతతో మన పంచాయితీని మనం సుందరంగా తీర్చిదిద్దుకుందా.
- పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించండి
- త్రాగునీరు వృధా చేయకండి పొదుపుగా వాడండి
- పన్నులు సకాలంలో చెల్లించి పంచాయితీ ఆర్థిక పరోభివృద్ధికి సహకరించండి.
- అనధికారిక లేఔట్‌లతో ఇండ్ల ప్లాట్లు కొనకండి.
- పంచాయితీ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణ చేపట్టకండి.

శ్రీమతి బుగ్గవీటి సరళ
సర్పంచ్, ఖానాపురం హవేలి

1. 2002-03 సం. నుండి ఖానాపురం (హ) పంచాయితీ జరల్ ఫండ్ నుండి రూ. 2 లక్షల60వేలతో సిమెంట్ రోడ్లు, బిటి రోడ్లు, సైడ్ డ్రైన్స్, కల్వర్టుల నిర్మాణం చేపట్టుట జరిగింది. 2. ఇ.ఎఫ్.సి నిధులతో 2002-03 సంవత్సరం నుండి 10,00,000లతో సిమెంట్ రోడ్లు మరియు డ్రైన్ నిర్మాణము చేపట్టుట జరిగినది. 3. ఎస్.జి.ఆర్.వై. నిధులతో 02-03 సం నుండి రూ. 12,00,000లతో సిమెంట్ రోడ్డు, గ్రావెల్ రోడ్లు నిర్మాణము చేపట్టుట జరిగినది. 4) పనికి ఆహార పథకం 100% నిధులు రూ. 8,00,000లతో సిమెంట్ రోడ్లు నిర్మాణము చేపట్టుట జరిగిది. 5) పంచాయితీలో నీటి సరఫరాకు రూ.80,00,000లతో సుజలధార నీటి పథకం ద్వారా ఖర్చు చేసి నూతనంగా 5 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణము చేసి 25 కిలోమీటర్ల మేర పైపులైన్లు విస్తరణ చేసి రోజుకు 20 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయుట జరుగుచున్నది. 6) ఖానాపురం (హ) గ్రామపంచాయితీకి కార్యాలయ భవన నిర్మాణము చేపట్టు పూర్తిచేయుట జరిగిది. 7) పారిశుద్యం మెరుగుపర్చుటకై 40 మంది పారిశుద్య సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిపై తీసుకొని పారిశుద్య ం నిర్వహించుట జరుగుచున్నది 8) ఖానాపురం (హ) పంచాయితీలో పారిశుద్యం మెరుగుపర్చుటకై ఎక్సనోరా కార్యక్రమము ప్రవేశపెట్టి రూ. 60,000లతో 10రిక్షాలు కొనుగోలు చేసి పారిశుద్యం నిర్వహించుట జరుగుచున్నది. 9)ఖానాపురం గ్రామపంచాయితీలో క్రొత్తగా 320 విద్యుత్ స్తంభములు వేయించి ట్యూబ్‌లైట్లు వేయనైనది. 10) జాతీయ పనికి ఆహార పథకం క్రింద కవిరాజ్‌నగర్‌లో ట్యాంక్‌బండ్ ప్రక్కన పంచాయితీ జనరల్ ఫండ్ నుండి రూ. 12.75,000ల మ్యాచింగ్ గ్రాంట్‌తో రూ. 20,00,000లతో డ్రైన్లు నిర్మాణము చేపట్టుట జరిగినది.

కుర్రి వెంకటస్వామి
ఉపసర్పంచ్,4వ వార్డు

ఆత్మకూరి హనుమాన్
1వ వార్డు

పి. రాజలింగేశ్వరరావు
2వ వార్డు

మహ్మద్ యాకూబ్ పాషా
3వ వార్డు

యలమద్ది భారతి
5వ వార్డు

వై. నాగమల్లేశ్వరి
6వ వార్డు

కాటంనేని వీరభద్రరావు
7వ వార్డు

యెలినేని వెంకటరమణ
8వ వార్డు

కిలారు శ్రీనివాసరావు
9వ వార్డు

పి. శశికళ
10వ వార్డు

నారపోగు లక్ష్మీ
11వ వార్డు

ఎం. స్వరూపారాణి
12వ వార్డు

మందా శైలజ
13వ వార్డు

బుడిగం అనసూర్య
14వ వార్డు

గుత్తా అలివేలు
15వ వార్డు

సలవాది వెంకన్న
16వ వార్డు

గగులోతు లక్ష్మీ
17వ వార్డు

జోగుపర్తి ప్రభాకర్
18వ వార్డు

కొల్లు పద్మావతి
19వ వార్డు

మచ్చా భాస్కరరావు
20వ వార్డు

చక్రపు సత్యనారాయణ
పంచాయితీ కార్యదర్శి

చెరుకుమల్లి శ్రీనివాసరావు, జూ. అసిస్టెంట్
మరియు సిబ్బంది

కూసు ప్రభాకరావు, బిల్‌కలెక్టర్
తమ్మినేని బుచ్చయ్య, బిల్ కలెక్టర్

KARMIKALOKAM APRIL 2006 RNI No. APTEL/1985/1324 1/H/SD-139/2006-08

KLV01A387

శ్రీరామనవమి శుభాకాంక్షలతో...

ఖమ్మం పురపాలక సంఘం

శ్రీమతి రేణుకా చౌదరి	శ్రీ తమ్మినేని వీరభద్రం	శ్రీ ఎప్రోజ్ సమీనా	శ్రీ పొన్నం వెంకటేశ్వర్లు	శ్రీ వెంకట్రామయ్య
ఎం.పి. ఖమ్మం	ఎం.ఎల్.ఎ. ఖమ్మం	మున్సిపల్ చైర్‌పర్సన్	వైస్ చైర్మన్	మున్సిపల్ కమీషనర్

డి. రవికుమార్	ఎస్. వీరభద్రం	నర్రా రమేష్	గుంటి అరుణ	కె.గురుమూర్తి	బి. ఇందిర	పి. పార్థసారధి	బి. శ్రీనివాస్	జె. శమంత్ కృష్ణ	ఆర్.వి.ఎస్.ప్రసాద్
2వ వార్డు	3వ వార్డు	4వ వార్డు	5వ వార్డు	6వ వార్డు	7వ వార్డు	8వ వార్డు	9వ వార్డు	10వ వార్డు	12వ వార్డు

రజిబుద్దీన్ మొహ్మద్	మీరాబాయి రనువ	డి. బాస్కర్ రావు	కె. కృష్ణ	ఎస్. మీరాబేగం	బి. దుర్గ	వి. ఇందిరా లక్ష్మీ	పి. నీరజ	పి. విజయపాల్	ఎ.నాగరత్నం
13వ వార్డు	14వ వార్డు	15వ వార్డు	16వ వార్డు	17వ వార్డు	18వ వార్డు	19వ వార్డు	20వ వార్డు	21వ వార్డు	23వ వార్డు

డి జయవర్ధనే(సునీల్)	జి. వసంత	షేక్ మగ్బుల్	ఎం. రామకృష్ణ	నీలం జయమ్మ	కె. నర్సింహారావు	ఎం. గీతా	బి. యాకయ్య	ఎర్రా సుకన్య	దోనావత్ ధర్మా
24వ వార్డు	25వ వార్డు	26వ వార్డు	27వ వార్డు	28వ వార్డు	29వ వార్డు	30వ వార్డు	31వ వార్డు	32వ వార్డు	33వ వార్డు

పి ఉపేందర్‌రావు	కె. లక్ష్మీ	బద్దె వెంకటేశ్వర్లు	బజ్జూరి ఇందిర	వై. బాలగంగాధర్ తిలక్	టి. విజయలక్ష్మీ	టి. రామారావు	వి. వెంకటేశ్వర్లు	కె. బిక్షావతి	నుజీహత్ బేగం
34వ వార్డు	35వ వార్డు	36వ వార్డు	37వ వార్డు	38వ వార్డు	39వ వార్డు	40వ వార్డు	41వ వార్డు	కో- ఆప్షన్	కో- ఆప్షన్

ఎం.డి. ఖాదర్ అలి, కో- ఆప్షన్

అభివృద్ధిపథంలో ఖమ్మం పురపాలక సంఘం

- రూ. 3.50 కోట్లతో 3వ టౌన్ కోసం 20 లక్షల గ్యాలన్ నీటి సామర్థ్యం కలిగిన ఫిల్టర్ బెడ్స్ నిర్మాణం.
- రూ.11.00 కోట్లతో వెంకటగిరి గేటు వద్ద రైల్వే ఒవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినది.
- రూ.60.00లక్షలతో పట్టణములో ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడమైనది.
- రూ. 40.00 లక్షలతో పట్టణములో వివిధ ప్రాంతాల్లో పార్కులు ఏర్పాటు చేసి అభివృద్ధి పరచడమైనది.
- రూ.3.00కోట్ల సిటీ ఛాలెంజింగ్ ఫండ్స్‌తో వివిధ అభివృద్ధి పనులు, సిసిరోడ్డు డ్రైన్‌లు పార్కుల నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నాము.
- రూ.10.00 కోట్ల మున్సిపల్ నిధులతో ఖమ్మం పట్టణంలోని వివిధ వార్డులలో సిసిరోడ్లు, డ్రైన్‌లు, పార్కులు హైమాస్ వీధి లైట్లు ఏర్పాటు చేయటమైనది.
- (డిఎఫ్ఐడి) నిధులు రెండవ దశ మ్యాప్‌లో రూ.10.32 కోట్లతో 8 మురికివాడలఅభివృద్ధికొరకు నిధులు మంజూరుచేయడమైనది.
- పట్టణంలోని మహిళాగ్రూపులకు ఋణాలు అందించేందుకు రూ.2.48 కోట్ల గ్రాంటుగా మంజూరు చేయడమైనది.
- రూ.20.00లక్షలతో గోళ్ళపాడు కాలువలో పూడికలు తీయించారు.
- జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం క్రింద స్లమ్ ఏరియాలోని ఇండ్లకు రూ. 3000/-లకే పంపు కనెక్షన్‌లు మంజూరు.
- రూ.48.00 లక్షలతో ముస్తఫా నగర్‌లో వరదనీటి కాలువ పనులు పూర్తిచేయడమైనది.

	మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక
పుస్తకం సంఖ్య	KLVO1A 387
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	25-8-2023
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	37
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Mounika
పేజీలు విడదీసినది	Mounika
స్కాన్ చేసినది	Mounika
పరీక్ష చేసినది	AMRUTHA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	good